స్థాపితము 1926 రిజిస్టర్ నెం. ఎ. 92

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 15 సంచిక: 18 :: హైదరాబాద్ శుక్రవారం 19 - 1 - 1962 :: 4 పేజీలు 7 నయాపైసలు

చార్‌మీనార్‌నుండి ఆత్మహత్యల నిరోధానికి ప్రయత్నం

హైదరాబాదు, జనవరి 18: చార్ మీనార్ నుండి దూకి ఆత్మహత్యలు చేసుకోవడం మొదలయినందున విచక్షణారహితంగా ప్రతివారు చార్ మీనార్‌ను ఎక్కకుండా తగు ఏర్పాట్లు చేయబడేవరకు దీనినెవరూ ఎక్కడానికి వీలులేకుండా నగర పోలీస్ కమీషనర్ ఎస్. వి. సాటూర్ నిషేధించారు. కేంద్ర పురాతత్వశాఖ వారి ఆధీనంలోగల చార్ మీనార్‌ను ఏ ఒక్కరయినా నాగ్గు అణాలు చెల్లించి టిక్కెటుకొని ఎక్కవచ్చును. ఈ పురాతత్వశాఖ ఇట్టి ఆత్మహత్యల నిరోధానికి తగిన కట్టుదిట్టాల చేయాలని నగర పోలీస్ కమీషనర్ కోరారు. (ఎ ఎన్. ఎస్)

నాల్గుకళాశాలల విద్యార్థుల సమ్మెవిరమణ

హైదరాబాదు, జనవరి 18

మూడు నెలలనుండి కొనసాగుతున్న కర్నూలు, అనంతపురం, కడప, నెల్లూరు, కళాశాలల విద్యార్థుల సమ్మె నిన్న ముగించబడినదని ఇక్కడికి వార్తలు అందాయి.

నిన్న కర్నూలులో రాజకీయ పార్టీల నాయకులు మరియు విద్యార్థుల ప్రతినిధులు రాష్ట్ర ముఖ్యమంత్రిని కలసి విద్యార్థుల ఇబ్బందుల నివేదించారు. వారు తెలిపిన అంశాల పరిశీలించడానికి ముఖ్యమంత్రి హామీ యిచ్చారు.

తిరుపతిలోమాత్రంఇంకా విద్యార్థులు సమ్మెనుఉపసంహరించలేదు.

దేశాభివృద్ధి అవసరాల రవాణా వ్యవస్థ తీర్చగలుగాలి

కాంగ్రెసు ప్రముఖుల హత్యకు స్వతంత్రవర్గం కుట్రలు భగ్నం

కంబాలపల్లి గ్రామములో డైనమైట్లు బయటపడిన వైనం

అరాచక వాదుల పట్ల ప్రజల ఏవగింపు

(మా ప్రత్యేక విలేఖరి) మహబూబాబాద్, జనవరి 18

మహబూబాబాదు ప్రాంతములో కాంగ్రెసువారి ప్రచార కార్యక్రమాలకు ఆటంకాలు కల్పించడమేకాక వారి జీపుల్ని కార్యకర్తల్ని పేల్చి వేయడానికి కూడా స్వతంత్ర అభ్యర్థివర్గము రహస్యముగా ఆయుధాల్ని సేకరించి విధ్వంసక కార్యక్రమాలకు పూనుకుంటున్నట్లు కంబాలపల్లి గ్రామములో డైనమైటు తూటాలు బయటపడడముతో స్పష్టమైంది. కాని విశ్వాసపాత్రులైన కార్యకర్తల కృషివల్ల ఈకుట్ర భగ్నమై నియోజక వర్గాలలోని ప్రజలంతా అరాచక వాదుల్ని ఏవగించుకొని కాంగ్రెసుకే విజయము చేకూర్చడానికి కృత నిశ్చయులవుతున్నారు.

మహబూబాబాదు తాలూకా స్థానిక పోలీసు యినస్పెక్టరు శ్రీ పూర్ణ చందర్ రావు కంబాలపల్లి గ్రామంలో శ్రీరామస్వామి యిచ్చిన సమాచారము ప్రకారం యీ నెల 15వ తేదీన ఆగ్రామంవెళ్ళి శ్రీవడ్లపెంకటయ్య యింటిలో 18 డైనమైటు తూటాలు స్వాధీనపర్చుకున్నారు. పోలీసు వారువిచారణజరపగాయు శ్రీతులు జన్నారెడ్డి, జనార్దన్ రెడ్డి మన్ మోహన్ రెడ్డి కాంగ్రెసు ముఖ్య కర్తలైన శ్రీయుతులు రావూరి వీరయ్య దేవలపల్లి నర్సయ్య టి రామారావు (తాలూకా కాంగ్రెసు సెక్రటరీలు) ప్రయాణంచేసే జీపులను పేల్చివేయుటకు యీ తూటాలు సమకూర్చినట్లు శ్రీ రామస్వామిని యీ తూటాల ప్రయోగమునకై వత్తిడి చేస్తున్నట్లు వారికుట్రసఫలమైతే శ్రీరామస్వామికి కొంతడబ్బు కొంతభూమి యివ్వగలమని వాగ్దానము చేసినట్లు తెలుస్తున్నది. యీ విధ్వంసక చర్యలు శ్రీ జన్నారెడ్డి మున్నగువారు మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి ముఖ్య కార్యకర్తలను చంపుటకు యితర కార్యకర్తలను నిరుత్సాహపర్చుటకు పన్నిన ప్రకారముగా చేస్తున్నారు. ఇంతకుముందుజన్నారెడ్డి వారి ముఠా కమ్యూనిస్టులను ఇతర గుండాలను వెంట తీసుకొని మోగ్గులగూడెం, అయ్యగారిపల్లి, ముడుపుగల్, రెడ్యాల గ్రామాలలో కాంగ్రెసు కార్యకర్తలపైన అమాయక హరిజనులపైన దాడులు జరిపి ఉన్నారు. కాని ప్రజలంతా వీరిచర్యలను ఏవగించుకొని తండోప తండాలుగా కాంగ్రెస్ ఎన్నికల ప్రచారసభలకు హాజరై కాంగ్రెసు అభ్యర్థి శ్రీ నూకల రామచంద్రారెడ్డిని గెలిపించుటకు బద్ధకంకణులైనారు. జన్నారెడ్డి వారి ముఠా తమ ఓటమి ఖాయమని తెలుసుకొని యీ అరాజక చర్యలు తాలూకా మొత్తముమీద ప్రారంభించినారని తెలుస్తున్నది.

జయపురం గ్రామంపై స్వతంత్ర వర్గంవారి దాడి

మానుకోట తాలూకా చిల్లంచర్ల నియోజక వర్గములో జన్నారెడ్డి, జనార్దన్ రెడ్డి, మన్ మోహన్ రెడ్డి కమ్యూనిస్టు నాయకుడు కొండపల్లి గోపాల్ రావులు తమ నాయకత్వమున కొంతమంది గుండాలతో జయపురం గ్రామముపై దాడి చేసి హరిజనులను దాడి మోదినారు. వీరి అరాజక చర్యలు ఈ తాలూకాలో చాలా విపరీతమై పోయినవి. పోలీసు వారు గ్రామములో ఉండి కూడా గ్రామప్రజలకు తగు రక్షణ ఇవ్వలేక పోయినారు. నియంతలవలె ప్రవర్తిస్తున్న జన్నారెడ్డి ముఠావారు కమ్యూనిస్టుల పొత్తు కుదుర్చుకుని కొంతమంది గుండాలతో గ్రామంలో వున్న అమాయక ప్రజలను భయభ్రాంతులను చేసి పట్టు సంపాదించ సమకట్టినట్లు అనుకుంటున్నారు. అయినా ఈ అరాజక చర్యలకు ప్రజలు భయపడక యీ నియోజక వర్గమునుండి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ గండి మల్లికార్జునరావునే గెలిపించుటకు కృతనిశ్చయులై ఉన్నారు.

అప్పిరాజపల్లి గ్రామంలో కాంగ్రెసు బహిరంగ సభ

మహబూబాబాద్ తాలూకా అప్పిరాజపల్లి గ్రామములో 16వ తేది సాయంత్రము కాంగ్రెసు ఎన్నికల బహిరంగ సభ జరిగింది. యీ సభకు శ్రీ రావూరి వీరయ (పంచాయతి సమితి అధ్యక్షులు) అధ్యక్షత వహించారు. సమావేశమునకు సమీప గ్రామాలనుండి దాదాపు మూడువేల ప్రజానీకము వచ్చారు. సమావేశంలో తాలూకా కాంగ్రెసు సెక్రటరీ శ్రీ టి. రామారావు, శ్రీ నల్లపిచ్చయ్య, శ్రీ పి. జనార్దన్ రెడ్డి ఉపన్యసించారు. శ్రీ వీరయ్య మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి నాయకత్వాన జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను సమీక్షించారు. కమ్యూనిస్టులతో కలిసి జన్నారెడ్డి వారి ముఠా చేస్తున్న అన్యాయములు అరాజక చర్యలను ప్రజలంతా ఒక్కుమ్మడిగా ఐక్యతతో ఎదిరించి కాంగ్రెసుసంస్థచేస్తున్న ప్రజాసేవను గుర్తించి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ నూకల రామచంద్రారెడ్డిని గెలిపించవలసినదిగా ఆయనవిజ్ఞప్తిచేశారు

మూడువిధాలరవాణా సౌకర్యాల అభివృద్ధి

ముఖ్యమని అఖిల భారత రవాణా కమీషనర్లు కంట్రోలర్ల సమ్మేళనంలోగవర్నర్ సచార్ అభిభాషణ

హైదరాబాదు, జన 18

రైల్వేలు, రోడ్డు రవాణా, నదులు, కాలువలపై రవాణా దేశముయొక్క రవాణా అవసరాలను తీర్చగలుగుచుండుట భారతదేశ పంచవర్ష ప్రణాళికల గొప్ప తనానికి నిదర్శనమని ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ భీంసేన్ సచార్ అన్నారు.

అఖిలభారత రవాణా కమిషనర్లు, కంట్రోలర్ల రెండు రోజుల సమ్మేళనానికి శ్రీ సచార్ నేడుచేట ప్రారంభోత్సవము జరిపారు. కేంద్ర రవాణా, రహదారుల మంత్రిత్వ అధ్వర్యమున యీ సమ్మేళనము నిర్వహింపబడుచున్నది.

"భారతదేశము వంటి విశాలదేశములో ఆర్థిక పరిస్థితులను మెరుగుపరుచుటకు రోడ్డు రవాణాకు ప్రధాన పాత్ర వుంది. సామ్యవాద వ్యవస్థా స్థాపనే మనప్రణాళిక లక్ష్యం అందు సాధారణ ప్రజలకు మంచి సౌకర్యాలు, అధిక అవకాశాలు కల్పించబడాలి. నేడు భారతదేశంలో సాధారణ ప్రజలకు చౌక, వేగము, హాయి కొనగోరే రవాణా సౌకర్యాల అవసరముంది. దేశములో మూడు విధాల రవాణా సౌకర్యాలు సమపాలులో అభివృద్ధి చెందాలి" అన్నారు శ్రీ సచార్.

"భారతదేశములోరోడ్డు రవాణా విచారకరంగా వుంది. స్వాతంత్ర్యానికి పూర్వం రోడ్డురవాణానుఅలక్ష్యం చేసి రైల్వేలభివృద్ధి పరచబడినవి. ఆంగ్లేయులు రైల్వేలపై పెట్టుబడిపెట్టినందున యితర రవాణా సౌకర్యాల అభివృద్ధిని వారు విస్మరించారు. స్వాతంత్ర్యానంతరంరోడ్డురవాణాపై శ్రద్ధవహించబడుచున్నది. రైల్వేల కన్నా రోడ్డురవాణా యేడురెట్లు ఉద్యోగావకాశాలను కల్పిస్తుంది. మూడు విధాల రవాణా సౌకర్యాలకు ఒకే విధమైన ప్రాధాన్యము నీయాలి" అని గవర్నర్ చెప్పారు.

రాష్ట్రములో రోడ్డు రవాణా జాతీయీకరణ కార్యక్రమం తృతీయ ప్రణాళికాంతానికి పూర్తికాగలదని గవర్నర్ తెలిపారు.

అంతకు ముందు కేంద్ర రోడ్డు, రవాణాశాఖ కార్యదర్శి శ్రీ జి. వెంకటేశ్వర అయ్యర్ ప్రసంగిస్తూ దేశములో పారిశ్రామిక విస్తరణవల్ల రవాణాఅవసరం పెరిగిందని, రవాణా సౌకర్యాలఅభివృద్ధి పరచుటవల్ల దేశ ఆర్థిక పరిస్థితి మెరుగౌటేగాక ప్రజల సాంఘికాభివృద్ధిగూడా జరుగుతుందని చెప్పారు.

"రవాణా కమిషనర్లపని భారం చాలా పెరిగింది. 1951 లో 3 లక్షల మోటారు శకటాలుండగా ద్వితీయ ప్రణాళికాంతానికి 6 లక్షలైంది. 3 వ ప్రణాళికాంతానికి యీసంఖ్య 9 లక్షలౌతుంది" అని శ్రీ వెంకటేశ్వర అయ్యర్ చెప్పారు. ప్రస్తుత సమ్మేళనము చర్చించనున్న అంశాలను కూడ ఆయన వివరించారు.

కేంద్ర రోడ్డు, రవాణా మంత్రిత్వ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎన్. పి. సిన్హా కూడా సమ్మేళనంలో ఉపన్యసించారు.

రాష్ట్ర రవాణా మంత్రి సందేశం

రాష్ట్ర రవాణా మంత్రి శ్రీ ఎస్. బి పి. పట్టాభి రామారావు రవాణా శాఖ కమీషనర్ల సమావేశానికి సందేశమిస్తూ ఆంధ్రప్రదేశ్‌లోని 20 జిల్లాలలోనూ 12 జిల్లాలలో ప్రభుత్వ రవాణా సంస్థ పనిచేస్తున్నదనీ ఈసంస్థ కార్యకలాపాలు అంచలవారీగా మిగిలిన జిల్లాలకు కూడా విస్తరింపచేయబడతాయనీ అన్నారు.

రోడ్డు రవాణా సంస్థ ఏర్పడడంతో పాటు ఎదురైన సమస్యలను గురించి మాట్లాడుతూ శ్రీపట్టాభి రామారావు రవాణా సంస్థ ఆదాయాలపై ఆచాయపు పన్ను విధించడానికి వీల్లేదని రాష్ట్రప్రభుత్వము నిక్కచ్చిగా అభిప్రాయపడుతున్నదనీ, జాతీయంచేయబడిన ప్రయాణీకుల బస్సుసర్వీసులు ఒక ప్రభుత్వ శాఖ నిర్వహిస్తుంటే వాటివల్ల వచ్చే ఆదాయంపై పన్ను విధించడానికి వీల్లేదనే అంశంకూడా ఈసందర్భంలో జ్ఞాపకం ఉంచుకోవాలనీ, ఈవిషయాన్ని సుప్రీంకోర్టుదాకా తీసుకొని వెళ్ళాంనీ, తమ అభిప్రాయాన్ని కేంద్రప్రభుత్వానికి నిష్కర్షగా చెప్పడం జరిగిందని ఆయన తెలియజేశారు. ఈవిషయంలో అనుకూలమైన ఫలితము రాగలదన్న ఆశాభావము వెల్లడిస్తూ ఆయన ఈసమస్యకు సంబంధించిన అన్ని అంశాలను ఈసమావేశములో పరిశీలించవలసిందిగాకోరారు.

శీఘ్రపారిశ్రామికీకరణ మూలంగా బస్సు, లారీ సర్వీసులకు మరింతగిరాకీ ఏర్పడిందనీ శ్రమేణా ఇంకా ఎక్కువ వస్తులు, లారీలూప్రవేశపెడుతున్నారనీ యీసందర్భంగా మంచిబక్కూ. డ్రైవర్లసామర్థ్యం, భద్రతలవిషయమై శ్రద్ధవహించవలసి వుందని ఆయన అన్నారు

శ్రీవెంకటేశ్వర అయ్యర్ మార్గదర్శకత్వం క్రింద రవాణా సంస్థకు సంబంధించిన అనేకసమస్యల పైచర్చలు విజయవంతంగా కొనసాగగలవనీ వారు ఉపయోగకరమైన నిర్ణయాలుతీసుకోగలరనీ తాను ఆశిస్తున్నానన్నారు.

రెండుభారతవిమానాలు కూలి పైలెట్లు మృతి

న్యూఢిల్లీ, జన 17

రిపబ్లిక్ దినోత్సవ వేడుకల కైరిహార్సల్ చేస్తున్న రెండు భారత విమాన దళ విమానాలు పరస్పరం ఢీకొని కూలిపోవడంతో ఇద్దరు పైలెట్లు గ్రూప్ క్యాప్టెన్ జడ్. వి. పా, ఫ్లయిట్ లెఫ్టినెంటు వి. కె. సింగ్ నేటి ఉదయం మరణించారు. ఈసంఘటన పాలం విమానాశ్రయం వద్ద జరిగింది.

ప్రమాదానికి గురియై కూలిపోయిన విమానాలు ఒకటి డైట్, రెండవది వాంపైర్ ఫైటర్. ఇవి విమానాశ్రయానికి ఆరుమైలు దూరంలో ఉన్న మైదానంలో కూలిపడినవి.

హైదరాబాదుకు ఎన్. డి. గుల్హాతి రాక

హైదరాబాద్, జన 18

కృష్ణా-గోదావరీ వరదీజలాల కమిషన్ చైర్‌మన్ ఎన్.డి.గుల్హాతి నిన్న హైదరాబాద్‌కు వచ్చారు. గుల్హాతి రాష్ట్రప్రభుత్వఅధికారులకలిసి తమకు అవసరమైన సమాచారాన్ని సేకరించుకున్నారు. ఢిల్లీకి వెళ్ళేముందు గుల్హాతి రాష్ట్ర గవర్నర్ శ్రీ సచార్‌ను కలిశారు. (ఎ ఎన్.ఎస్)



జనవరి 18 న రాష్ట్ర గవర్నర్ శ్రీ భీమసేన్‌సచార్ రవాణాకమిషనర్‌లు మరియు కంట్రోలర్‌ల సమావేశానికి హైదరాబాద్ నగరంలో ప్రారంభోత్సవం చేశారు.

జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ నిర్ణయం

వేతనంలో కరువుభత్యం లీనీకరణలో ప్రతి ఒక్కరికీ కనీసం రు. 5 లాభంఉండాలని

హైదరాబాదు, జనవరి 18

నేడు సెక్రటేరియటులో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ యం. పి.పాయ్ అధ్యక్షతను జరిగిన జాయింటుస్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో ప్రతిఉద్యోగికీ క్రొత్త స్కేళ్ళను ఎన్నుకొనుట వలన కనీసపు లాభం 5 రూపాయలు లేక ఒక ఇంక్రిమెంటు (ఇందులో ఏది అధికమైతే అది) కలగాలని సిఫారసు చేయబడినది.

1-11-61 నాడు రెండుపండ్ల కనీసపు సర్వీసు ఉన్న ప్రతి ఉద్యోగికి ఈ లాభం కలుగజేయబడాలని జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం సూచింపబడినది. తెలంగాణ స్కేళ్ళలో పనిచేయు ఉద్యోగులకు వెయిటేజి తెలంగాణ స్కేళ్ళస్థానే క్రొత్త స్కేళ్ళు ఏలూరు, కర్నూలు, నెల్లూరు, మచిలీపట్నంలలో కాంపెన్సేటరీ అలవెన్సు అంశాలు ఈరోజు ప్రధానముగా చర్చలు వచ్చాయి. ప్రభుత్వాధికారి స్టాఫ్ కౌన్సిలు పైవిధముగా సిఫారసుచేస్తూ త్వరలో తదనుగుణ్యంగా ప్రభుత్వం ఆర్డర్లు జారీచేయవలెనని అర్థించినది.

ప్రభుత్వోపాధ్యాయ సంఘ ప్రకటన

నేడు సెక్రటేరియట్‌లో జరిగిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశానంతరం రాష్ట్ర ప్రభుత్వోపాధ్యాయ సంఘపు కార్యనిర్వాహకవర్గ అసాధారణ సమావేశం గోషామహాల్ ఉన్నత పాఠశాలలో జరిగి కౌన్సిల్ నిర్ణయాలపై సభ్యులకు అవేశమిచ్చినది. క్రొత్త స్కేళ్ళకు తక్షణం అప్పు చేసుకోవలసినదని ప్రతికా ప్రకటన చేసింది. తెలంగాణ స్కేళ్ళు రద్దుచేయబడి వానిస్థానే త్వరలో క్రొత్త స్కేళ్ళు సిఫారసుచేయుటకు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ చేసిన నిర్ణయంవల్ల హర్షము వ్యక్తపరిచింది ప్రభుత్వం తరపున యివ్వబడిన హామీలను పురస్కరించుకొని సంప్రదింపులు సుహృద్భావ వాతావరణంలో జర్గుటను ప్రశంసిస్తూ ప్రభుత్వోపాధ్యాయ సంఘమునభ్యులకుత్వరలో అప్డేట్‌సుగురించిన వివరాలను సర్క్యులరుద్వారా తెలియచేయగలదని తెలిపింది. కార్యనిర్వాహక వర్గం ఒకతీర్మానం ద్వారా ఏకారణం చేతనయినా ఉపాధ్యాయులు సభాలములో అప్డు చేసుకోలేకపోతే పాత స్కేలులోనే ఉండునవే నిర్బంధాన్ని సడలించాలని ప్రభుత్వాన్ని కోరింది. సమావేశానికి ప్రభుత్వోపాధ్యాయ సంఘపు అధ్యక్షులు శ్రీ రామచందర్ సింగు అధ్యక్షత వహించారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ వామన రావు అంజట్టి సంఘంలోని ప్రాథమిక సభ్యులు యూనియన్ ఆదేశానుసారం యింత వరకు అప్డు చేసుకొననందుకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

కాశ్మీర్ సమస్య

పాకిస్తాన్‌కు బ్రిటన్ ఫ్రాన్సుల మద్దతు

న్యూయార్క్, జనవరి 18

పాకిస్తాన్ కాశ్మీర్ సమస్యను భద్రతా మండలి చర్చించాలని కోరుతున్నంత మాత్రాన భద్రతామండలి సమావేశ మవాల్సిన పనిలేదని ఈసమస్యను ఇండియా పాకిస్తాన్‌లు భద్రతా మండలికి ఈవలనే చర్చించుకొని ఒక అంగీకారానికి రావచ్చునని యునైటెడ్ స్టేట్సు అభిప్రాయపడుతున్నది.

ఈ నెల భద్రతామండలి అధ్యక్షత బ్రిటన్ ప్రతినిధి బ్రిటన్ ఈ సమస్యపై పైకి నిష్పాక్షికంగా వ్యవహరిస్తున్నానని చెప్పుతున్నా పాకిస్తాన్‌ను బలపరుస్తున్నది. ఫ్రాన్సు గూడా కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్‌కు మద్దతు ఇస్తున్నది. ఈరెండు దేశాలు భద్రతామండలి సమావేశం కావత్సనే అభిప్రాయాన్నే కలిగిఉన్నాయి.

ఇండోనీషియాకు అరబ్ రిపబ్లిక్ మద్దతు

అన్నివిధాలా ఉండగలదని నాసర్ హామీ

జకార్తా, జనవరి 18

పశ్చిమఇరియన్ (డచ్ న్యూగిని) విషయమై హాలెండ్‌తోనున్న వివాదంలో సంయుక్త అరబ్‌రిపబ్లిక్ ఇండోనీషియాకు అన్నివిధాల సహాయపడగలదని ప్రెసిడెంట్ నాసర్ హామీ యిచ్చారు.

అరబ్‌రిపబ్లిక్ వైస్ ప్రెసిడెంట్ గౌరవార్థం గత రాత్రి యిచ్చిన విందులో ఇండోనీషియా ప్రెసిడెంట్ డా॥ సుకర్నో మాట్లాడుతు పైవిషయాన్ని తెలిపారు. వాసర్ పంపినలేఖ యీ సందర్భంగా చదువబడింది. ఆయన చూపిన సానుభూతికి డా॥ సుకర్నో కృతజ్ఞత ప్రకటించారు.

ఇండోనీషియాపై దురాక్రమణ జరుపుదుద్దేశంతో వచ్చు డచ్ నౌకలను సూయజ్ కాలువద్వారా రానీయమని వైస్ ప్రెసిడెంట్ ఇండోనీషియా విదేశీయాంగ మంత్రికి చెప్పారు.

ప్రధాని నెహ్రూ నామినేషన్ పత్రం

లక్నో, జన 18

అలహాబాద్ జిల్లాలోని పుల్‌పూర్ పార్లమెంటరీ నియోజకవర్గంనుండి ప్రధాని నెహ్రూ నామినేషన్ పత్రం నేడు దాఖలు చేయబడింది.

ఈ నియోజక వర్గం నుండి డా॥ రాంమనోహర్ లోహియా ప్రధాని నెహ్రూకు పోటీగా నిలుస్తున్నాడు. ఒక సోషలిస్టు నాయకుడు నెహ్రూతో పోటీకి తలపడటం ఇదే మొదటిసారి. ఇంతవరకుప్రధానితో రైటిస్టులే పోటీ చేశారు. ప్రధాని నెహ్రూకు వ్యతిరేకముగా మరో రాజకీయపార్టీ తన అభ్యర్థిని నిలబెట్టడంలేదు.

శ్రీ కె. వి. రంగారెడ్డి

హైదరాబాద్, జనవరి 18

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ కె.వి రంగారెడ్డి నేడు మెడ్చల్ నియోజక వర్గంనుండి రాష్ట్ర శాసనసభకు పోటీ చేయడానికి నామినేషన్ పత్రాన్ని దాఖల్ చేశారు. సికింద్రాబాద్ లోక సభ నియోజకవర్గంనుండి పారదిమానయాన ఉపమంత్రి అహ్మద్ మొహియొద్దీన్ తమనామినేషన్‌ను దాఖల్ చేశారు. ఈనియోజక వర్గంనుండే ఐ. ఎన్.ఎస్. శాస్త్రి (స్వతంత్ర) నామినేషన్ దాఖల్ చేశారు.

రాజస్థాన్‌లో స్వతంత్రపార్టీ పోటీ

జయపూర్, జన 18

రాజస్థాన్‌లో పదకొండు లోకసభ స్థానాలకు, 102 అసెంబ్లీ స్థానాలకు స్వతంత్రపార్టీ పోటీచేస్తుంది. జయపూరు పార్లమెంటరీ నియోజకవర్గం నుండి మహారాణి గాయత్రీదేవి దౌసా పార్లమెంటరీ నియోజకవర్గం నుండి ఎమ్.ఆర్. మాసానీ భారత్‌పూరుపార్లమెంటరీ నియోజకవర్గంనుండి రాజా మాన్‌సింగ్ పోటీచేస్తున్నారు.

గుప్పెట్లో ఆప్యాయత, గుండెలో విషభాండం

కమ్యూనిస్టులను ప్రజలెందుకు గెలిపిస్తారని అనంతారంసభలో శ్రీ జి.ఎస్. రెడ్డి సూటిప్రశ్న

(మా విలేఖరి)

అనంతారం, జన 18

మూర్యాపేటతాలూకా అనంతారం గ్రామములో జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ జి. యస్. రెడ్డి అధ్యక్షతన యీ నెల 11 వ తేదీ రాత్రి బ్రహ్మాండమైనసభ జరిగినది. సుమారు 10000 మంది ప్రజలు సభలో పాల్గొనిరి.

సభలో శ్రీ జి.యస్. రెడ్డి కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమములను గురించి వివరిస్తూ ప్రణాళికాబద్ధమైన ఒక కార్యక్రమము గాని నిర్దిష్టమైనపార్టీ సిద్ధాంతాలుగాని, స్వజాతిపక్షంగాని కలిగి యుండని కమ్యూనిస్టుపార్టీని ప్రజలు ఏ విధంగా గెలిపిస్తారు? గత రెండుఎన్నికల కాలంనుంచి కమ్యూనిస్టులు ప్రజలకు చేసిన సేవ యేమిటి? పోలీసు చర్యకు ముందు, అటు తర్వాత తెలంగాణా కమ్యూనిస్టులు పాటించిన విధానాలేమిటి? ప్రజలకు వారు చేసిన ఘన కార్యాలేమిటో ప్రజలంతా ఒకసారి జ్ఞప్తికి తెచ్చుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అయినదానికి కానిదానికి మొండికాలు అడ్డంవేసి గోరంతలుకొండంతలు చేసి వూరూర చాటించే మన కమ్యూనిస్టులకు నిజాయితీ యెక్కడ వుందో ప్రజలు గ్రహించాలన్నారు.

దేశం స్వాతంత్ర్యము పొందిననాటి నుండి వివిధ రంగాలలో సాధించిన అద్భుతమైన అభివృద్ధి కార్యక్రమములను ప్రజల దృష్టికి ఆయన తీసికొని వచ్చారు. స్వాతంత్ర్యము వచ్చినకొలి రోజులలో మనదేశంలో కరుడుగట్టుకు పోయిన దరిద్రం నిరుద్యోగం, అజ్ఞానం మొదలగు గడ్డు సమస్యలను ఎదుర్కొనుటకు కాంగ్రెసు ప్రభుత్వము పాటించిన ప్రజాస్వామ్య సూత్రాలను ప్రజలకు వ్యక్తం చేసినారు.

గతసంవత్సరము నుండి మనరాష్ట్రములో ప్రవేశపెట్టబడిన, పరిపాలనా వికేంద్రీకరణ విధానమును గురించి శ్రీ జి. ఎస్. రెడ్డి తెలిపారు. వికేంద్రీకరణ విధానం వలన పరిపాలనా అధికారం గ్రామ స్థాయి ప్రజల చేతులలో కూడ పెట్టబడినదనియు గ్రామంలో వసూలు చేయబడు ఆదాయమునుగ్రామాభివృద్ధికార్యక్రమములకు వినియోగించుటకు ఉత్తరువులు యివ్వబడెననియు, హరిజనులు, వెనుకబడిన ప్రజల సంక్షేమమునకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి, సాంఘిక సంక్షేమ శాఖ నేర్పాటు చేసినదనియు యీవిధంగా కాంగ్రెసుప్రభుత్వం ప్రజలకు సేవచేసినదని ఆయన చెప్పారు.

తరువాత కాంగ్రెసుతరపున పోటీ చేయుచున్న శ్రీ యడ్ల గోపయ్య (అనంతారం గ్రామ పంచాయతి సర్పంచు) డాక్టర్ స్వామి, డాక్టరుశర్మ తదితరులుప్రసంగించారు.

నకిరేకల్ నియోజకవర్గము క్రింది మిర్యాలగూడెంతాలూకా కామారెడ్డిగూడెం గ్రామంలో శ్రీ దుర్గిభీమయ్య (మండలకాంగ్రెసుఅధ్యక్షులు) అధ్వర్యములో 9వ తేదీన సమావేశం ఏర్పాటయినది. యెన్నికలప్రచారము జరిగినది. సమావేశములోయువజన గ్రామకాంగ్రెసుకమిటీఎన్నుకోబడింది కూడా.

పోర్చుగీస్‌కు నచ్చజెప్పుటకు అమెరికాకు మరో అవకాశం

ఆఫ్రేషియా దేశాలతీర్మానం ప్రస్తుతానికి వాయిదా పడే సూచన

న్యూయార్కు, జనవరి 18

అంగోలా విషయంలో పోర్చుగీసు తన విధానాన్ని మార్చుకొనేట్లునచ్చజెప్పుటకు అమెరికాకు మరొక అవకాశము కల్పించు నిమిత్తమై పోర్చుగీసుపై ఆంక్షలు విధించాలను తీర్మానాన్ని ఆఫ్రేషియా ప్రతినిధులు ప్రస్తుత సమితి సమావేశంలో చర్చించాలని ఒత్తిడిచేయరని తెలియుచున్నది.

తీర్మానంలో కొన్ని మార్పులు చేయాలని అమెరికా కోరినా ఆఫ్రేషియా ప్రతినిధులుమాత్రం అంగీకరించుటలేదు. సెప్టెంబర్‌లో జరుగుసమితి పర్వ ప్రతినిధి సమావేశంవరకు అమెరికా ప్రయత్నాలు ఫలజనకంగా లేకున్నచో ఆంక్షల విధింపు జరుగాలని ఆఫ్రేషియా ప్రతినిధులుఒత్తిడిపెట్టుట తప్పని సరియౌతుంది. అట్టి పరిస్థితిలో అమెరికా సమితి తీర్మానాన్ని అనుసరించుటలేక సహారాపరిధులపట్లదక్షిణ ఆఫ్రికా, హంగరీ విషయంలో రష్యా అనుసరించిన విధానాన్నైనా అనుసరించుటలేచేయాల్సి వస్తుంది.

ఆఫ్రేషియా ప్రతినిధుల సబ్‌కమిటీ తయారుచేసిన ముసాయిదా అంగోలా సబ్ కమిటీ నివేదికను ప్రశంసించింది. పోర్చుగీసు దౌర్జన్య కాండకు స్వస్తి చెప్పి పోర్చుగీసు, అంగోలా నాయకులు సంప్రదింపులద్వారా పరిష్కారం చేసుకోవాలని అంగోలా సబ్ కమిటీ సూచించింది. ముసాయిదా తీర్మానం త్వరలోఆఫ్రేషియావర్గం ముందుంచబడుతుంది.

శ్రీ కె. వి. రంగారెడ్డి

హైదరాబాద్, జనవరి 18

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ కె.వి రంగారెడ్డి నేడు మెడ్చల్ నియోజక వర్గంనుండి రాష్ట్ర శాసనసభకు పోటీ చేయడానికి నామినేషన్ పత్రాన్ని దాఖల్ చేశారు. సికింద్రాబాద్ లోక సభ నియోజకవర్గంనుండి పారదిమానయాన ఉపమంత్రి అహ్మద్ మొహియొద్దీన్ తమనామినేషన్‌ను దాఖల్ చేశారు. ఈనియోజక వర్గంనుండే ఐ. ఎన్.ఎస్. శాస్త్రి (స్వతంత్ర) నామినేషన్ దాఖల్ చేశారు.

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము

జనవరి 1 నుండి ఫిబ్రవరి 10 వరకు

కోళ్ల ప్రదర్శనము

1962 జనవరి 18 నుండి 20 వ తేదీ వరకు

నేటి సాయంత్రం 6 గంటలకు బహుమతుల పంపకం

భారత ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి శ్రీ వి. శంకర్ ఐ. సి. ఎస్. కార్యక్రమానికి అధ్యక్షత వహించి బహుమతుల పంచుతారు.

(Ex 62—29)

కాంగోలో వద్ద మిషనరీలు హతం

న్యూయార్క్, జన 18

కాంగోలో వద్ద జనవరి 1వ తేదీన దాదాపు 19 మంది మిషనరీల్ని హత్యచేసినఉదంతంపై కాంగోఅధికారులు తగు విచారణ జరిపి దోషుల్ని తీవ్రంగా శిక్షించగలరని విశ్వసిస్తున్నానని ఐక్యరాజ్యసమితి కార్యదర్శి ఉథాంట్ ఒక ప్రకటన చేశాడు.

కాంగోలో వద్ద చనిపోయిన మిషనరీల సంఖ్య 19. వీరిని హత్యచేసిన కాంగో సేనల్ని గురించి దర్యాప్తు చేయడానికి కాంగో ప్రభుత్వం జనరల్ అండులాను ఆదేశించింది.

...—

శ్రీ మాసానీ లోకసభకు పోటీ

జైపూర్, జన 18

స్వతంత్రపార్టీ జనరల్ సెక్రటరీ శ్రీ ఎం. ఆర్. మాసానీ రాజస్థాన్‌లోని దౌసాపార్లమెంటు స్థానంనుండి పోటీ చేస్తున్నారు. ...—

సంగారెడ్డి వనితా మండలిబహుముఖ కృషి

అధ్యక్షురాలు శ్రీమతి పి. శాంతారెడ్డి వివరణ

(మా విలేఖరి)

సంగారెడ్డి, జనవరి 18

మహిళాభ్యుదయాన్ని సాధించటానికి ప్రభుత్వం తలపెట్టిన మహత్తర ప్రణాళికా రంగంలో అధికారేతరులు తగిన ఉత్సుకత చూపించగలరనే ఉద్దేశాన్ని సంగారెడ్డి మహిళలు నిరూపించారని సంగారెడ్డి వనితా మండలిఅధ్యక్షురాలు శ్రీమతి పి. శాంతారెడ్డి వ్రాస్తున్నారు. మహిళలు చాలావరకు పని పాటలు లేకుండా వుండటం దేశ ఆర్థికాభ్యున్నతికి లోటేనని ఆలోచనను తీర్చటానికి చేతి వృత్తులు, అల్లిక, కుట్టు పనులు, తోళ్ళ పరిశ్రమ, సంగీతము మొదలగుఉపయోగకర పథకాలెన్నో వున్నవని కాని వాటిని ఎలా వాడుకోవాలో, ఎవరిద్వారా ప్రారంభించి ఎలా సాధించుకోవాలో మారుమూల పల్లె ప్రజానీకానికి ప్రాకలేదనే చెప్పాలనీ పంచాయతీ సమితులు ప్రారంభించినదగ్గరనుండి కొంతకుకొంత ఈకృషి జరుగుతున్నదనీ ఆమె పేర్కొన్నారు.

సంగారెడ్డి మెదక్ జిల్లాకు కేంద్రం. అన్నిప్రభుత్వ కార్యాలయాలుఇక్కడ వున్నవి. ఉన్నత పాఠశాల బాల బాలికలకు విడివిడిగా వున్నవి. అయినా రెండేళ్ళ క్రితంవరకు స్త్రీ సంస్థఅంటూ ఏదీ లేదు. కాని అప్పటి కలెక్టర్ నతిమణి శ్రీమతిరాణిసేట్ ప్రోత్సహించి స్త్రీల కుట్టుపని కేంద్రాన్ని నడిపించారు. అయితే ఆకార్యక్రమం అందరి అభిరుచులకు చాలకపోయినందున సంగారెడ్డిలో విస్తృత కార్యక్రమాలతో వనితామండలి స్థాపించబడింది. క్రమేణా పటంచెరు పంచాయతీసమితి సాంఘిక స్త్రీ విద్యా ప్రచారకురాలి ద్వారా అన్ని విషయాలు సంగారెడ్డి వనితా మండలివారు గ్రహించి నిబంధనావళిని ఏర్పరచుకొనికార్యక్రమాల్ని కొనసాగించటం ప్రారంభించారు.

సంగారెడ్డిలో యింటింటికీ వెళ్ళి, అప్పటి వనితామండలి కార్యవర్గం మండలిని ఆకర్షిస్తూ విడమరచిచెప్పి, దాదాపు అందరి సంస్థగా మహిళా మండలిని రూపొందించగలిగినందుకు శ్రీమతి శాంతారెడ్డి అభినందనలు తెలిపారు. అప్పట్లో మండలికి సొంత భవనంలేదు. ఆర్థిక మాంద్యం కూడా ఎదురైంది. అయితే సంగారెడ్డిపౌరులు అన్ని విధాలా సాయపడ్డారని సంగారెడ్డి మునిసిపాలిటీవారు వనితా మండలి భవన నిర్మాణానికై స్థలము ఇచ్చారనీ పటంచెరు పంచాయతీసమితి వారు మంత్రి శ్రీరంగారెడ్డి భవన నిర్మాణానికి అయిన ఖర్చులను భరించారని శ్రీమతి శాంతారెడ్డి తెలియజేశారు. ఈలోగా ప్రభు మందిర్‌ను పుర ప్రముఖులు వనితా మండలి కార్యక్రమాలకై ఇచ్చారు.

కేవలం స్త్రీలకు వైజ్ఞానిక సహాయమేగాక, వృత్తిని చేపట్టి బ్రతకగల అవకాశాలు ఏర్పరచాలనేసంకల్పంతో కేంద్ర సాంఘిక సంక్షేమశాఖ ద్రవ్య సహాయంతో 25 మంది యువతులకు రెండు సంవత్సరాలపాటు అన్ని సౌకర్యాలతో ఉచిత విద్యా సౌకర్యాన్ని కలిగించే పథకాన్ని సంగారెడ్డి వనితా మండలి చేపట్టింది.

సంగారెడ్డిలో చిన్న పిల్లలకువిద్యా సంస్థలేదు ఆకార్యక్రమంకూడా సంగారెడ్డి వనితా మండలి చేపట్టి జయప్రదముగా నడిపించగలుగుతున్నదనీ ఆమె పేర్కొన్నారు. 25 మంది పిల్లలకు కిండర్ గార్టన్ స్కూలు నడపటానికి కూడా స్థానిక ప్రభుత్వోద్యోగులు, పటంచెరు పంచాయతీ సమితివారు సంపూర్ణ సహకారం యిచ్చారు.

అనేక మంది నిరుద్యోగులుగావున్న స్త్రీలకు వృత్తికల్పించటము తమ పేర్కొన్న ధర్మంగా సంగారెడ్డి వనితా మండలి భావిస్తున్నట్లు శ్రీమతి శాంతారెడ్డి తెలుపుతూ త్వరలో ఒక చాక్ పీస్ పరిశ్రమ ప్రారంభించ తలపెట్టినట్లు పేర్కొన్నారు.

సంగారెడ్డి వనితామండలిత్వరలోనే బహుముఖంగా విస్తృత కార్యక్రమాల్ని చేపట్టి ఆదర్శ మండలిగావర్ధిల్లటానికి కృషిచేయటానికి దీక్షబూనినట్లామె అన్నారు.

స్థవ సం॥ పుష్య శు॥ చతుర్దశి రా 10-8 ఆర్ద్ర) వ 2-44 రా వ 3-45 మొ: 5-29 వరకు (శాలివాహనశకము: 29-10-1883) 19-1-1962 శుక్రవారము

"అతఁడు రాత్రినిద్రించు నిద్రావసరము ప్రళయ మగు లోకములకుఁ బ్రభాత మగుడు మేలు కను దివమున భూత జాల సృష్టి పరతఁ బొందుఁ బర్యాయ మిప్పాటఁ జెల్లు."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

19 జనవరి 1962

శుక్ర వారము

అటవీశాఖ శతాబ్ద్యుత్సవాలు

—(o)—

హైదరాబాదు నగరములో ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ శతాబ్ద్యుత్సవాలు ప్రారంభమైనవి. ప్రజలకు అడవుల పెంపకము, పోషణల ప్రాధాన్యమును వివరించుట యీ ఉత్సవాల ముఖ్యోద్దేశము. ఈ ఉద్దేశానికి అనుగుణముగా యీ సందర్భమున ప్రసంగించిన ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ భీమసేన సచార్ గారు, కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ యస్. కె. పాటిల్ గారు తమ ఉపన్యాసాలయందు అరణ్య సంపద ఆవశ్యకతను చక్కగా వివరించి యున్నారు. ఈ ఉభయుల ప్రసంగాల వివరాలను నిన్నటి మాపత్రికలో ప్రకటించియున్నాము.

శాస్త్రీయ పద్ధతి ప్రకారము అడవులను పెంచు కృషి నూరు సంవత్సరాల క్రింద మనరాష్ట్రములోప్రారంభమైనది. నెల్లూరు జిల్లాలో శ్రీహరికోట ద్వీపములో ఒక శతాబ్దము క్రింద అడవుల పెంపకపు కృషి ఆరంభమైనది. క్రమ క్రమముగా యీ కృషి రాష్ట్ర మంతటను విస్తరించినది. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు కొన్ని సంవత్సరముల నుండి వనమహోత్సవాలను ప్రతి సంవత్సరము సక్రమముగా నిర్వహించు చున్నవి. ఈ నిర్వహణయొక్క ముఖ్యోద్దేశము అడవుల పెంపక మేయను సత్యము సుస్పష్టము. ఈ వనమహోత్సవాల సందర్భమున అడవుల పెంపకము, పోషణను గూర్చి ప్రతి సంవత్సరము ప్రజలలో ప్రబోధము గావించుట జరుగుచున్నది.

వ్యవసాయమునకు అడవులు ప్రాణాధారమైనవి. అనేక విధాలుగా అరణ్య సంపద అత్యంత ప్రయోజన కరమైనది. వీరదల నివారణకు, భూ సారమును కాపాడుటకు, భూమి యెడారిగా మారిపోవుటను నిరోధించుటకు అడవులు అత్యంత ఉపయోగ కరములైనవి. ఆహార పదార్థాలు మరియు జంతువుల మేతతోపాటు ముడిపదార్థాలు పుష్కలముగా అడవుల నుండి లభించుచుండును. మన జంతు సంపదకు అడవులు ఆటపట్టులై యున్నవి. ఓషధులకు, మూలికలకు అడవులు పెన్నిధులయి యున్నవి. ఈ విధముగా అనేక ప్రయోజనాలు యీ అడవుల నుండి మనకు లభించుచున్నవి. గడచిన కొన్ని సంవత్సరాలలో అడవులను విచక్షణలేక కొట్టివేయు ప్రయత్నాలు అక్కడక్కడ జరిగిన నిదర్శనాలు మనకు కనుపించినవి. ఇటువంటి సంఘటనలను నిరోధించి అడవులనుకాపాడుటకు ప్రత్యేకశ్రద్ధను తీసికొనవలసి యుండును. ఈ మార్గమున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొనుచున్న చర్యలు ప్రశంసనీయములై యున్నవి.

ఈ శతాబ్ది ఉత్సవాల సందర్భమున కేంద్ర ఆహార వ్యవసాయ శాఖల మంత్రివర్యులు శ్రీ యస్. కె. పాటిల్ గారు తెలిపిన వివరాలు గమనించ దగియున్నవి. ప్రస్తుతము మన దేశములోని కొన్ని ప్రాంతాలయందు అడవులను కొట్టి వ్యవసాయముచేయు ప్రయత్నాలు జరుగు చున్నవనియు, వీనిని నిరోధించవలెననియు కేంద్ర వ్యవసాయ మంత్రిగారు ఉద్ఘాటించినారు. వారు యిచ్చిన అంకెల ప్రకారము మన దేశములో నూటికి నలుబదియొక వంతు భూమిలో వ్యవసాయము జరుగుచున్నదనియు, మిగిలిన నూటికి యేబది తొమ్మిదివంతుల భూమి అడవులకును, పర్వతాలకును, యితర ప్రకృతి సంపదకును ఆటపట్టయి యున్నదని తెలియుచున్నది. అంతే కాదు మొత్తము భూమిలో కనీసము నూటికి ముప్పదిమూడు వంతుల మట్టుకు అడవులు ఉండవలెననియు, కాని మన దేశములో నూటికి యిరువదిరెండు వంతులు మాత్రమే అడవులు ఉన్నవనియు కేంద్ర వ్యవసాయ మంత్రిగారు తెలియజేసినారు. ఇందు వలన మన దేశములో అడవులను యితోధికముగా పెంచి పోషించవలసిన ఆవశ్యకత స్పష్టమగుచున్నది. ఇందుకొరకు కొంత వ్యవసాయపు భూమిని అడవిగా మార్చి, మరొక అయిదు నూర్ల లక్షలయెకరాల అడవిని దేశములోని వివిధ ప్రాంతాలయందు యేర్పాటు చేయవలెననియు వారు ఉద్ఘాటించినారు. కావున యీ ఉద్ఘాటనను గమనించి మనరాష్ట్ర అవసరాలను దృష్టిలో నుంచుకొని అడవుల పెంపకము మరియు పోషణ జరుగగలదని విశ్వసించుచున్నాము.

...—

ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ

భవిష్యత్తులో విస్తృత కార్యక్రమాలు

హైదరాబాద్, జనవరి 18

అటవీశాఖ శతాబ్ద్యుత్సవాల సందర్భంగా ఆంధ్ర ప్రదేశ్ చీఫ్ ఫారెస్టు కన్సర్వేటర్ శ్రీ ఎమ్. ఎఫ్. కరియప్ప మాట్లాడుచు అటవీశాఖ విస్తృత భవిష్యత్తులో కార్యక్రమాలను చేపడుతుందని తెలిపారు.

మీర్ ఆలందగ్గర అధునాతన పద్ధతిలో జంతుప్రదర్శనశాల యేర్పాటు కలపకోత మిల్లు. సీజనింగ్ కిల్న్, ప్రిజర్వేషన్ ప్లాంటు, రాజమండ్రి సమీపాన కలపకర్మాగారం నెలకొల్పు కార్యక్రమాలను అటవీశాఖ చేపడుతున్నదని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ గత 100 యేండ్లలో గర్వించదగిన అభివృద్ధిని సాధించిందని శ్రీ కరియప్ప తెలియజేశారు.

ఫారెస్టు నెంటినరీ పార్కులు

ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ శతాబ్ద్యుత్సవాలను పురస్కరించుకొని ప్రధాని శ్రీ నెహ్రూ అంపిన సందేశంలోని అంశాల నమలుపరచేందుకై ప్రతి ఫారెస్టు డివిజన్‌లో జిల్లా లేక తాలూకా లేక బ్లాకు కేంద్రానికిసమీపాన సమీపంలో ప్రజలకు అందుబాటులో యుండేందుకై రోడ్ల ప్రక్కన ఫారెస్టు నెంటినరీపార్కులు నెలకొల్పబడును. ఉత్సవాల సందర్భంగా కొన్ని ముఖ్యమైన మొక్కలను ఆయాప్రాంతాలలో నాటి పార్కులకు ప్రారంభోత్సవాలు జరుపుతారు.

రాష్ట్రంలో నియోజకవర్గాలు: పోలింగ్ తేదీలు

న్యూఢిల్లీ, జన 18

జనరల్ ఎలక్షన్‌లలో ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని నియోజకవర్గముల నుండి తమ అభ్యర్థులను, లోకసభకు, రాష్ట్ర అసెంబ్లీకి ఎన్నుకొనగలరని ప్రభుత్వ ప్రకటన వెలువడింది. ఆయా నియోజక వర్గాలలో పోలింగ్ తేదీలు యీ దిగువ ప్రకటింపబడ్డాయి:

నామినేషన్‌లను దాఖలు చేయుటకు చివరి తేది 20 వ జనవరి 1962, నామినేషన్‌లను పరిశీలించు తేది 22వ జనవరి 1962. ఉపసంహరణతేది 25 వ జనవరి 1962.

తెలంగాణాప్రాంతం

1. గద్వాల

కొల్లాపూర్ 19 వ ఫిబ్రవరి. అలంపురం 22 గద్వాల 24 వనపర్తి 19 అత్మకూర్ 21 మక్తల్ 19 నాగర్ కర్నూల్ 24

2. మహబూబ్‌నగర్

మాడూర్ 21 ఫిబ్రవరి, కొడంగల్ 23 మహబూబ్‌నగర్ 19 షాద్‌నగర్ 19 జడ్‌చర్ల 21 ఇబ్రాహీం పట్నం 23 పర్గి 21.

3. హైదరాబాద్

సుల్తాన్‌బజార్ 25 ఫిబ్రవరి, బేగంబజార్ 25 అసఫ్‌నగర్ 25 హైదరాబాద్ 25 మలక్‌పేట్ 25 యాకుత్‌పురా 25 పత్తర్‌ఘట్టి 25.

4. సికింద్రాబాద్

ముషీరాబాద్ 25 ఫిబ్రవరి. సికిందరాబాద్ 25 సికిందరాబాద్ కంటోన్‌మెంట్ 25 హైదరాబాద్ తూర్పు 21 జాబ్లిహిల్స్ 25 మేడ్చల్ 19 చేవెళ్ళ 21.

5. వికారాబాదు

తాండూర్ 19 ఫిబ్రవరి, వికారాబాద్ 23 జహీరాబాద్ 21 వాపాయణ్‌ఖేడ్ 24 ఆందోల్ 19 సదాశివ్‌పేట 19 సంగారెడ్డి 19.

6. మెదక్

నర్సాపూర్ 21ఫిబ్రవరి. మెదక్21 రామాయణ్‌పేట్ 23 గజ్‌వేల్ 23 సిద్దిపేట 19 కామారెడ్డి 19 ఎల్లారెడ్డి 21.

7. నిజామాబాదు

బాన్సువాడ 21 ఫిబ్రవరి, జుక్కల్ 23 బోధన్ 19 నిజామాబాద్ 23 ఆర్మూర్ 21 బాల్‌కొండ 19 మధోల్ 25.

8. ఆదిలాబాదు

నిర్మల్ 22 ఫిబ్రవరి, ఆదిలాబాద్ 22 బోథ్ 19 ఆసిఫాబాద్ 22 లక్సెట్టిపేట 19 సిర్‌పూర్ 19 చెన్నూర్ 25.

9. కరీంనగర్

జగిత్యాల 21 ఫిబ్రవరి, బుగ్గారము 23 మెట్‌పల్లి 19 సిరిసిల్ల 21 వేములవాడ 19 చొప్పదండి 21 కరీంనగర్ 19.

10 పెద్దపల్లి

మంథెన 19 ఫిబ్రవరి, పెద్దపల్లి 21 సుల్తానాబాద్ 19 మైదారం 23 ఇందుర్తి 23 హుజూరాబాద్ 21 కమలాపూర్ 23.

11 వరంగల్

దొమ్మాట 21 ఫిబ్రవరి వరంగల్ 25 ధర్మసాగర్ 25 ఘన్‌పూర్ 22 చేర్యాల 22 జనగామ 19 పరకన్నపేట 19.

12 మహబూబాబాదు

చెన్నూర్ 25ఫిబ్రవరి చిల్లంచెర్ల22 డోర్నకల్ 19 నర్సంపేట 25 హన్సపర్తి 22 ములుగు 19.

13 ఖమ్మం

ఎల్లందు 21 ఫిబ్రవరి, బూర్గంపాడు 23 పాల్వంచ 19 వేంసూర్ 23 మధిర 21 ఖమ్మం 19 పాలేరు 19.

14 నల్లగొండ

సూర్యాపేట 19 ఫిబ్రవరి, నాగారం 21 రామన్నపేట 23 భోన్‌గిరి 19 ఆలేరు 21 చిన్నకొండూర్ 19 నల్లగొండ 21.

15 మిర్యాలగూడ

కల్వకుర్తి 23 ఫిబ్రవరి, అచ్చంపేట 22 నక్రెకల్ 23 హుజూర్‌నగర్ 23 మిర్యాలగూడ 19 పెదవూర 21 దేవరకొండ 23

ఆంధ్రప్రాంతం

16 శ్రీకాకుళం

ఇచ్ఛాపురం 23ఫిబ్రవరి. సోంపేట 21 బ్రాహ్మణతర్ల 19 పెక్కలి 23 నర్సన్నపేట 21 నాగరకటకం 19 శ్రీకాకుళం 21.

17 పార్వతీపురము

పాతపట్నం 19 ఫిబ్రవరి, కొత్తూరు 19 నాగూరు 19 పార్వతీపురం 21 పచ్చిపెంట 19 సాలూర్ 21 బొబ్బిలి 23.

18 చీపురుపల్లి

బలిజిపేట 23 ఫిబ్రవరి, వటికూరు 23 పాలకొండ 21 షేర్ మొహమ్మదుపురం 19 పొందూరు 21 చీపురుపల్లి 23 భోగాపురం 19.

19 విశాఖపట్నం

రామతీర్థం 21 ఫిబ్రవరి. గజపతినగరం 19 విజయనగరం 23 తెర్లాం23 భీమునిపట్నం 21 విశాఖపట్నం 23 కసింకోట 19.

20 అనకాపల్లి

పరవాడ 21 ఫిబ్రవరి, అనకాపల్లి 23, చోడవరం 21, బొద్దం 23, కండకర్ల 23. ఎలమంచిలి 21, పాయకరావుపేట 19.

21 నర్సిపట్నం

శృంగవరపు కోట 19 ఫిబ్రవరి, మాడుగుల 19, నరసిపట్నం 23,గోలుకొండ 21. చింతపల్లి 19, ఎల్లవరం25 భద్రాచలం 23.

22 రాజమండ్రి

కోరుకొండ 19 ఫిబ్రవరి. బూర్గుపూడి 23, రాజమండ్రి 25, జగ్గంపేట 19. పెద్దాపురం 23, ప్రత్తిపాడు 21, తుని 19.

23 కాకినాడ

పిఠాపురం 23 ఫిబ్రవరి, సామల్‌కోట 21. కాకినాడ 25, కరప 19, రామచంద్రాపురం 21, అనపర్తి 21, పామర్రు 19.

24 అమలాపురం

కాళ్ళరేవు 23ఫిబ్రవరి,రెయ్యూరు 23, అమలాపురం 19, అల్లవరం 21, రాజోలు 23, నగరం, 21, కొత్తపేట 19.

25 నర్సాపూర్

నర్సాపూర్ 21 ఫిబ్రవరి, పాలకొల్లు 19, ఆచంట 23, పెనుగొండ 23, అత్తిలి 21, పెంటపాడు 21, తణుకు 19.

26 ఏలూరు

కొవ్వూరు 19 ఫిబ్రవరి. గోపాలపురం 21, పోలవరం23, చింతలపాడు 19, కామవరపుకోట 23, దెందులూరు 21, ఏలూరు 23.

27 గుడివాడ

ఉండి 21 ఫిబ్రవరి, భీమవరం 19, కైకలూరు 19, ముదినేపల్లి 23, గుడివాడ 21, గన్నవరము 19, కంకిపాడు 19.

28 విజయవాడ

విజయవాడ (దక్షిణం) ఫిబ్రవరి 25 విజయవాడ (ఉత్తరం) 25, మైలవరం 19. నందిగామ 21, జగ్గయ్యపేట 23, తిరువూర్ 23, నూజివీడు 21.

29 మచిలీపట్నం

పెడన 21ఫిబ్రవరి,మల్లేశ్వరం 23, బందరు 23, అవనిగడ్డ 19, నిడుమోలు 21, కూచినపూడి 23, రేపల్లె 21.

30 తెనాలి

వేమూరు 19 వ ఫిబ్రవరి దుగ్గిరాల 21 తెనాలి 19 పొన్నూరు 23 బాపట్ల 19 చీరాల 21 పరుచూరు 19.

31 గుంటూరు

పెద్దకాకాని 21వ ఫిబ్రవరి మంగళగిరి 21 గుంటూరు (1) 25 గుంటూరు (2) 25 పెద్దకూరపాడు 19 ఫిరంగిపురం 19 సత్తెనపల్లి 23.

32 ఒంగోలు

వినుకొండ 19వ ఫిబ్రవరి మార్టూరు 23 నర్సారావుపేట 21 అద్దంకి 23 అమ్మనబ్రోలు 23 ఒంగోలు 19 సంతనూతలపాడు 21.

33 మార్కాపూర్

గురిజాల 21 వ ఫిబ్రవరి మాచర్ల 23 దర్శి 19 పొదిలి 23 కనిగిరి 23 మార్కాపూర్ 21 ఎర్రగొండపాలెం 23.

34 కావలి

ఉదయగిరి 23 వ ఫిబ్రవరి కందుకూరు 21 కొండపి 19 నందిపాడు 21 కావలి 19 కోవ్వూర్ 23 బుచ్చిరెడ్డిపాలెం 19.

35 నెల్లూరు

అత్మకూరు 19 ఫిబ్రవరి, రాపూర్ 21, వెంకటగిరి 19, నెల్లూరు 23, నర్వేపల్లి21, గూడూరు21, సూళ్లూర్‌పేట 23.

36 తిరుపతి

ఏర్పేడు 23 ఫిబ్రవరి, శ్రీకాళహస్తి 21, వడమలపేట 19, నాగరి 23, సత్యవీడు 21, తిరుపతి 19.

37 చిత్తూరు

పలమనేరు 19 ఫిబ్రవరి, చిత్తూరు23, తవనంపల్లి 21, కుప్పం 23, పలమనేడు 21, పుంగనూర్ 19, మదనపల్లి 21.

38 రాజంపేట

తంబళ్ళపల్లి 19 ఫిబ్రవరి, వాయలపాడు 21. పీలేరు 23, కోడూరు 19, రాజంపేట 21. రాయచోటి 21, లక్కిరెడ్డిపల్లి 23.

39 కడప

కడప 19 ఫిబ్రవరి, జమ్మలమడుగు 21, కమలాపురం 21, పులివెందల 23.

40 అనంతపురం

అనంతపురం23 ఫిబ్రవరి, పొట్లూరు 21, తాడిపత్రి 19. గుత్తి 19, ఉరవకొండ 21, రాయదుర్గం 21, కల్యాణదుర్గం 19.

41 హిందుపురం

కదిరి 19 వ ఫిబ్రవరి నల్లమడ 21 గోరంట్ల 23 హిందుపురం 21 మడకశిర 19 పెనుకొండ 23 ధర్మవరం 23

42 అదోని

ఆలూరు 19 వ ఫిబ్రవరి అదోని21 కోసిగి 23 ఎమ్మిగనూర్ 21 కోడుమూర్ 19 పత్తికొండ 23 ధోన్ 19

43 కర్నూలు

కర్నూలు 19 వ ఫిబ్రవరి నందికొట్కూరు 21 మిడుతూర్ 19 నంద్యాల 23 కోయిల్‌కుంట్ల 21 ఆళ్ళగడ్డ 23 గిద్దలూరు 21.

'భోజ- కువింద చరిత్ర' కృతి సమర్పణ

శ్రీ సుబ్బన్న శతావధానిచే శ్రీ కొండాలక్ష్మణ్‌కు

హైదరాబాద్, జనవరి 18

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావుగారి అధ్యక్షతన నేత సహకార నూలుమిల్లు ఆవరణలో "భోజ-కువింద చరిత్రము" కావ్యకృతి సమర్పణోత్సవము 16వ తేదీన జరుపబడెను. శ్రీ గుంటక నర్సయ్య పంతులు కావ్యరచయిత శతావధాని శ్రీ సి. వి. సుబ్బన్నను శ్రీ దేవులపల్లి రామానుజరావును వక్తగా విచ్చేసిన డాక్టరు దివాకర్ల వెంకటావధానిని సభికులకు పరిచయము కావించారు.

అధ్యక్షులు తొలిపలుకులలో, చిరకాలమునుండి మిత్రులుగా ఉన్న శ్రీ కొండాలక్ష్మణ్‌కు నేత సహకార నూలుమిల్లులో, శతావధాని శ్రీ సి. వి. సుబ్బన్న కావ్యకన్యకతో కళ్యాణోత్సవము జరుగుట ముదావహమనీ నేత కవిత రెండు కళలే కాబట్టి యీ రెంటిలో ప్రతిభను ఆర్జించిన శ్రీ సి. వి. సుబ్బన్న నేనేత నాయకులును సారస్వత ప్రియులును, లఘుపరిశ్రమల మంత్రియునగు శ్రీ కొండాలక్ష్మణ్ లాంటి యోగ్యమైన వరుని చూచి,కావ్యకన్యకను అప్పగించారనీ కాబోయే సామాన్య ఎన్నికలలో, యీ కావ్యకన్యక పీఠికి విజయము చేకూర్చునాకయని భగవంతుని ప్రార్థిస్తూ యీకన్యకను బాగుగా ఆదరించాలని కోరారు.

శ్రీ సి. వి. సుబ్బన్న శ్రీ కొండాలక్ష్మణ్‌ను పుష్పాలంకృతులనుచేస్తూ, తమ కావ్యాంకిత పద్యములను చదివి ఆ గ్రంథమును సమర్పించినారు.

డాక్టరు అవధాని కావ్యములోని కొన్ని పద్యములను చదివి కవి ప్రతిభను కావ్యకన్య ప్రౌఢత్వమును వివరించారు. శ్రీ సి. వి. సుబ్బన్న ఇకముందు ఇంతకంటే ప్రశస్తమైన గ్రంథము రచించి వారి గురువులగు శ్రీ శేషశాస్త్రివలె ప్రతిభావంతులుకావాలని తమ ఆశను వెలిబుచ్చారు.

శ్రీ దేవులపల్లి రామానుజరావు తమ అంత్యోపన్యాసములో డాక్టరు అవధాని కావ్యకన్యకయొక్క గుణగణాలను బాగా వర్ణించారనీ ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణా, రాయలసీమ, కోస్తా జిల్లాలకు సంబంధించిన చేనేత పరికరాల పేర్లనుగూర్చి సాహిత్య అకాడమీ పక్షమున ఒక పదకోశము ప్రచురించబోతున్నట్లు ప్రకటించారు.

శ్రీ కొండాలక్ష్మణ్ బాపూజీ కృతి సమర్పణకు సమాధానము ఇచ్చుటకు పూర్వము శ్రీసుబ్బన్నను పుష్పమాల జరీ ఉత్తరీయంలతో సత్కరించి ఇలా అన్నారు.

"నాకు ఆంధ్ర సారస్వత పరిషత్తుతో పూర్వమునుండి సంబంధమున్నను, నేను కార్యరూపములో అంతగా సేవజేయజాలక పోయినాను. నాకు మారుగా డాక్టరు శకుంతలాదేవి సారస్వత సేవచేసినారు. శ్రీ గుంటక నర్సయ్య పంతులుగారి సన్నిహితత్వముమార్గదర్శకం. నేను 1941 నుండి చేనేత రంగములో పని చేస్తూ వచ్చాను. జీవితాంతము వరకు చేనేత సేవ చేయగలనని నాదీక్షను ప్రకటిస్తున్నాను

శ్రీ సి. వి. సుబ్బన్నగారు ఈ కావ్యకన్యకను నాకు ఇచ్చినందున నా బాధ్యత ఇప్పుడు ఇమ్మడి అయినది. చేనేత పరికరాలపేర్లు ప్రజలందరకు తెలియవు. కాబట్టి సాహిత్య అకాడమీవారు వారి పదకోశము ప్రచురిస్తారని శ్రీ రామానుజరావుగారు అన్నారు. ఈ పదకోశం చేనేత వారికేగాక తదితరులకుకూడా ఎంతో ఉపయోగించగలదని అన్నారు.

శ్రీ గుంటక నర్సయ్య పంతులు కృతజ్ఞతాభివందనములు తెలిపారు.

—

ప్రమాదవశాత్తు తుపాకి ప్రేలి మరణం

నిజామాబాద్, జన 18

నిజామాబాదు దగ్గరనున్న నాగారం అడవులకు మికారు నిమిత్తము యీనెల 15వ తేదీరాత్రి శ్రీ సయ్యద్ యూసుఫ్ మరియు నల్లుడు వెళ్ళారు. శ్రీ సయ్యద్ యూసుఫ్ చేతిలో మంగలి చిన్నయ్య అనునాతని తుపాకి యుండెను.

వీరు మికారు నిమిత్తము తిరుగుచుండగా ఏదోఅడ్డుతగిలి శ్రీయూసుఫ్ క్రిందపడగా వెంటనే తుపాకి ప్రేలి శ్రీ అబ్దుల్ అజీజ్‌కు తగిలినది. అతని అనువర్తిలో చేర్చిన తర్వాత మరణించినాడు. పోలీసు పంచనామా చేసి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

(మా. వి)

కాశ్మీర్ సమస్యపై పాక్‌పత్రికల బెదిరింపు

సమితి పరిష్కారాన్నిసాధిస్తే సరేసరి లేదా యుద్ధం తప్పదని వ్రాతలు

కరాచీ, జన 18

కాశ్మీర్ సమస్య విషయంలో ఐక్యరాజ్యసమితి ఒక స్పష్టమైన విధానాన్ని అనుసరించకపోతే కాశ్మీర్ ప్రాంతంలో శాంతికి భంగం వాటిల్లగలదని పాకిస్తాన్ పత్రికలు హెచ్చరికచేశాయి.

భద్రతా సంఘ తీర్మానాన్ని ఇండియా-పాకిస్తాన్ అమలుపరచకపోతే సంఘర్షణ రక్తపాతం తప్పదని డాన్ పత్రిక బెదిరించింది. కాశ్మీర్ సమస్యకు రెండే మార్గాలున్నాయనీ యిష్టము ఉన్నా లేకున్నా భద్రతాసంఘ తీర్మానాన్ని అమలుపరచడం లేదా యుద్ధానికి దిగడంఅని డాన్‌పత్రిక వ్రాసింది

లాహోర్‌లోని సివిల్ అండ్ మిలిటరీ గెజెట్ భద్రతాసంఘ తీర్మానాల్ని ఇండియా పాకిస్తాన్లు అంగీకరించినవేకావున వాటిద్వారాకాశ్మీర్ పరిష్కారం సాధించాలంటే తక్షణమే వాటిని అమలు జరుపాలని వ్రాసింది. ఐక్యరాజ్యసమితి స్వయంగా సూచించిన పరిష్కారమార్గాన్ని అమలుపరచడంతప్పయిప్పుడికనేకే కాశ్మీర్ సమస్య అంటూలేదని ఆపత్రిక వ్రాసింది.

కరాచీనుండి వెలువడే ఈ వెనింగ్ స్టార్ పత్రిక కాశ్మీర్ సమస్యను పరిష్కరించాల్సిందిగా పంచ సంస్థను అభ్యర్థించడం ఇదే ఆఖరుసారి అని వ్రాసింది. సమితి ద్వారా పరిష్కారం లభించిందా సరేసరి లేదా శాంతికి భంగం వాటిల్లగలదనిఆపత్రికా హెచ్చరిక చేసింది.

మరో కరాచీసాయంపత్రిక లీడర్ అమెరికాదూరంగాఉండిచూస్తూ ఊరుకొనే వీలులేదనీ ఇండియా-పాకిస్తాన్ మధ్య కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి అమెరికా అసాధారణపాత్రవహించాలనీ కోరింది.

కాశ్మీర్ సమస్యను చర్చించాలని పాకిస్తాన్ కావించిన అభ్యర్థనను పురస్కరించుకొని భారత దేశం అభ్యంతరాన్ని లక్ష్యంచేయకుండా బ్రిటన్ మాత్రం భద్రతాసంఘ సమావేశాన్ని 22వ తేదీన ఏర్పాటు చేయించాలని ప్రయత్నిస్తున్నట్లున్యూయార్కునుండి తెలుస్తున్నది. అయితే రష్యా, రుమేనియాలు వ్యతిరేకిస్తునా యట. అందువల్ల ఇంకా భద్రతాసంఘం సమావేశ తేదీని గురించి సమాలోచనలు అంతం కాలేదని తెలుస్తున్నది. ...—

కాంగో చట్టప్రకారం గిజెంగా విచారణ

అదౌలాకు యుథాంటు లేఖ

న్యూయార్కు, జనవరి 18

ఈమధ్య పదవీ భ్రష్టమొనర్చబడిన కాంగో ఉపప్రధాని ఆంటోనీ గిజెంగా విచారణను కాంగో చట్టప్రకారము జరుపాలని, ఆయన వాక్కులనుసంపూర్ణంగా గౌరవించాలని కోరుతూసమితి తాత్కాలిక ప్రధాన కార్యదర్శి యుథాంట్ కాంగో ప్రధాని అదౌలాకు ఒక లేఖనంపాడని గతరాత్రి యిచట ప్రకటించబడింది.

లియోపాల్డువిల్‌లో ప్రతినిధుల ఛేంబర్ తనకు వ్యతిరేకంగా తీర్మానాన్ని ఆమోదించుట తాను స్టాన్లీవిల్‌ను విడిచిన వెంటనే నిర్బంధించుటకు ఉద్దేశించబడినదని, తన రక్షణ బాధ్యత యుథాంట్‌పై యుందని గిజెంగా యుథాంట్‌కు ఒకసందేశాన్ని అంపిన తర్వాత యుథాంట్ అదౌలాకు లేఖ వ్రాశాడట.

160 బంగారుకడ్డీల దొంగరవాణాలో ఇద్దరు డచ్ యువకుల అరెస్టు

సింగపూర్, జనవరి 18

ఒక లక్ష మలయా డాలర్ల విలువగల 160 బంగారు కడ్డీలను దొంగతనముగా భారత దేశానికి చేరవేయుటకు ప్రయత్నించిన ఇద్దరు యువకులైన డచ్ నావికులను యిచటి కస్టమ్స్

వాణిజ్య వార్తలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ
ఉస్మాన్‌గంజ్ కమిషన్ ఏజంటు
ఫోన్ నెం.4412

హైదరాబాదు, జనవరి 18
(క్వింటల్ ధరలు)

క్వింటల్ అంటే 100 కిలో గ్రాములు	
పాలకుర్తి బియ్యం	52-00 58-50
గుజ్జలు	55-00 57-00
నెం. 19 నెంబర్లు	52-00 53-50
దొడ్డు బియ్యం	49-00 51-00
గర్కులు	50-00 52-00
వానకరాంలు	53-00 57-00
బంగారు తీగెలు	70-00 79-00
గొట్టెబియ్యం	48-00 48-50
24 నెంబర్లు	69-00 72-00
ఎస్.కె.కె. బియ్యం	69-00 71-0
కొత్తసాంబర్లు	60-00 67-50
పాతసాంబర్లు	70-00 84-00
కుసుమ బియ్యం	61-00 68-00
పచ్చజొన్నలు	88-00 96-00
చప్టి జొన్నలు	85-00 89-50
తెల్లజొన్నలు	42 00 45-50
పసుపు	121-00 132-00
కందులు పెద్దవి	41-00 44-00
కందులు చిన్నవి	86-00 88-00
మినుములు	62-00 67-00
సెనగలు	41-00 45-50
పెసలు	41-00 45-50
ఉలవలు	28-00 30-00
తెల్లం	27-00 33-00
మిరపకాయలు	80-0 155-00
చింతపండు	82-00 125-00
పుల్లిగడ్డ	12-00 14-50
యెల్లిగడ్డ	90-00 100-00
తెల్లనువ్వులు	106-00 130-00
ఆముదాలు	66-00 68-25
ధనియాలు	55-00 63-00
కుసుమలు	47-00 52-00
యిలాతిపప్పు-పెద్దది	93-00 97-00
యిలాతిపప్పు- నం॥ 1	76-00 80-00
బన్సి గోధుమలు	62-00 68-00
కర్ బతి గోధుమలు	55-00 60-00
పత్తిగింజలు	84.00 88-00
కందిపప్పు పెద్దది	58-00 60-00
కందిపప్పు చిన్నది.	51-00 58-00
సెనగపప్పు	53-00 58-50
మినుపపప్పు	85-00 87-00
పెసరపప్పు	59-00 60-00
పల్కుమానె 10 కిలో	18-44 18-50
కల్నిపిండి	28-86 28-50
అనుములు	37-00 40-00

ఈ ప్రకారము యీ రోజు అయిన ధరలువ్రాయించినాము గిట్టనవరుకులు పంపవచ్చును, తెప్పించుకోవచ్చును.

ఆకాశవాణి

హైద్రాబాదు-ఎ

శనివారం జనవరి 20

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని, 6-55 కార్యక్రమ వివరణ, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 విజయవాడవలె, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 బృందగానం. 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 11-40 మాధ్యమిక పాఠశాలలకు, 12-10మాధ్యమిక పాఠశాలలకు (ఉర్దూ), 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 వనితావాణి, 1-30 లలిత్ సంగీత్: ఎమ్. పేరింగేవి, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ విలవె. 2-10 ఉ-వా, 2-20 హైద్రాబాద్ విలవె, 2-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

8-45 బాలానందం, చిన్న పిల్లల కార్యక్రమము, 4-15 ప్రసారసమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-15 ప్రాంతీయ వార్తలు, 6-15 కన్నడ లోతలకు, 7-00 తె-వా, 7-15 ప్రసంగం (ఉర్దూ), 7-30 ప్రసంగం, 7-40 ప్రసంగం (ఉర్దూ). 7-50 విరామ సంగీతం, 7-55 లోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ). 8-00 ఆంగ్ల ప్రసంగం, 8-15 వాద్య సంగీత్. 8.30 రేడియో న్యూస్‌రీల్, 8-40 విరామ సంగీతం, 8-45 ప్రస్తుత విశేషాలు; ప్రసంగము, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము, త్యాగరాజ ఉత్సవము (తిరువయ్యారు నుండి రిలే) 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాద్-బి

60.12 మీ (4990 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 7.45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 11-40 హైద్రాబాద్ ఎ వలె. 12-10 ఎస్. శ్రీరామ శర్మ, 12-30 హైదరాబాద్ ఎ వలె, 2.00 ఎస్. శ్రీరామశర్మ, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 హైదరాబాదు ఎ వలె, 4-15 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 7.45 ప్రసార సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 11-40 హైద్రాబాద్ ఎ వలె. 12-10 ఎస్. శ్రీరామ శర్మ, 12-30 హైదరాబాద్ ఎ వలె, 2.00 ఎస్. శ్రీరామశర్మ, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-45 హైదరాబాదు ఎ వలె, 4-15 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-15 ప్రాంతీయ వార్తలు, 6-15 కన్నడ లోతలకు, 7-00 తె-వా, 7-15 ప్రసంగం (ఉర్దూ), 7-30 ప్రసంగం, 7-40 ప్రసంగం (ఉర్దూ). 7-50 విరామ సంగీతం, 7-55 లోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ). 8-00 ఆంగ్ల ప్రసంగం, 8-15 వాద్య సంగీత్. 8.30 రేడియో న్యూస్‌రీల్, 8-40 విరామ సంగీతం, 8-45 ప్రస్తుత విశేషాలు; ప్రసంగము, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము, త్యాగరాజ ఉత్సవము (తిరువయ్యారు నుండి రిలే) 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మీరు బాగా
అలసి పోయారా?
అలసట పోగొట్టుటకు
వి నో-మాల్ట్
అమోఘమైన టానిక్
స్వాత్ని ఉత్సాహానికి పుష్టికి



బెంగాల్ ఇమ్యూనిటీ

18 వ మహత్తర వారం
హైదరాబాద్ మూవీస్ వారి
పెళ్లికానిపిల్లలు
దర్శకత్వం: సి.యస్ రావు
రీగల్- ఖైరతాబాద్
ఆటలు: 3-0, 6-30, 9-30.
2 వ వారము:
వెంకటలక్ష్మి- ఖమ్మం శ్రీనివాస్ టాకీస్- రామవరం.
హైహింద్- సూర్యాపేట. —రామకృష్ణా పిక్చర్సు విడుదల.

నగర వార్తలు

గన్‌ఫౌండ్రి కాంగ్రెసువాదుల సమావేశం

ఈ నెల 15 వ తేదీన గన్‌ఫౌండ్రి ఆర్యసమాజ్ మందిరంలో పండిత నరేంద్రజీ అధ్యక్షతన గన్‌ఫౌండ్రి కాంగ్రెసువాదుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శ్రీయుతులు రాధాకిషన్ జైస్వాల్, అర్జున్‌సింగ్, ఎ రాములు, బాపయ్య సభకు హాజరయినారు. శ్రీ కొత్తూరి సీతయ్య గుప్త (ఎం.ఎల్.ఎ), శ్రీ వాసుదేవ నాయక్, ఎర్రం సత్యచారాయణ మాట్లాడుతూ జనరల్ ఎన్నికలలో కాంగ్రెసు కార్యక్రమాలను సక్రమముగా నిర్వర్తిస్తూ, పార్టీకి బలము చేకూర్చాలని అభ్యర్థించారు. బేగంబజారు నియోజకవర్గం నుండి పోటీ చేయు శ్రీ కొత్తూరి సీతయ్యగుప్తను, పార్లమెంటుకు పోటీచేయు శ్రీ జి. ఎస్. మేల్కోటేను ఎన్నుకొనుటకు ప్రజల సహకారము కావాలని అభ్యర్థించారు. ...—

ఆందోళన విరమించండని గ్రామాధికారులకు శ్రీ అల్లూరి విజ్ఞప్తి

లూరు, జన 18

ప్రభుత్వం ఎన్ని హామీలిచ్చినా, ఉన్నితన్ కమిటీ నివేదికాంశాల్ని ప్రభుత్వం ఆమోదించినా కూడా గ్రామాధికారులు ఇంకా ఆందోళన చేస్తుండడం విచారకరమని వి డబ్ల్యు. డి. మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు నిన్న ఇక్కడ అన్నారు.

ఉన్నితన్ కమిటీ నివేదికాంశాలను మించి ప్రభుత్వం 88 లక్షల రూపాయల ఖర్చువరకూ గ్రామాధికారుల వేతనాలలో కొత్తకాలికాభివృద్ధిని ప్రభుత్వం మంజూరు చేసిందనీ దీని వల్ల నేప్రభుత్వానికి గ్రామాధికారులపట్ల సానుభూతి ఉందని స్పష్టంకాగలదనీ శ్రీ సత్యనారాయణరాజు అన్నారు.

గ్రామాధికారులపై ప్రభుత్వం ఎట్టి చర్యతీసుకోదని ఎవరినీ ఉద్యోగం నుండి తొలగించదనీ హామీ ఇవ్వగలదని కూడా శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు విలేఖరులతో చెప్పారు. అందువల్ల గ్రామాధికారులు తమ ఆందోళనను విరమించి యథాప్రకారం ఉత్సాహంతో తమ కార్యక్రమాల్ని కొనసాగించాలని శ్రీ అల్లూరి విజ్ఞప్తి చేశారు.

హైదరాబాదు పరిషత్ కౌన్సిల్ ఎన్నికలు

హైద్రాబాద్, జన 17

16 వ తేదిని శ్రీ సి. రామయ్య అధ్యక్షతన జరిగిన ఎన్నికలలో శ్రీ ఎన్. సుబ్రహ్మణ్యం అధ్యక్షులుగా, శ్రీ కె.డి. సంజీవరావు ప్రధానకార్యదర్శిగా, శ్రీ టి. నారాయణాచారి, శ్రీ యం. నరసింహారెడ్డి ఉపాధ్యక్షులుగ హైద్రాబాదు జిల్లా పరిషద్ కౌన్సిలు సభ్యులుగా ఎన్నుకొనబడిరి.

రైల్వే - ఆంధ్ర జట్లమధ్య ఫుట్‌బాల్ ఆట డ్రా

బొంబాయి, జన 18

జాతీయ ఫుట్‌బాల్ ఛాంపియన్ షిప్ పోటీల్లో రైల్వే జట్టు ఆంధ్రా జట్టుమధ్య ఆడిన ఆట గోల్ జరుగకుండా డ్రా అయింది.

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమం. 7-30 హైదరాబాద్ ఎ వలె, 7-40 ప్రాదేశిక్ సుగమ్‌సంగీత్, 8-00 హైద్రాబాద్ ఎ వలె, 9-15 ఆన్యోన్యత నాటిక, రచన: ఎన్. గోపాల చక్రవర్తి, 9-30 హైద్రాబాదు ఎ వలె, 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357. 1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-35 భక్తిరంజని, 6-55 ప్రసార తరంగిణి, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 వయోలిన్, 8-00అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 11-30 రాష్ట్రగానం, 11-40 మాధ్యమిక పాఠశాలలకు, 12-10 లలిత సంగీతం, 12-30 కార్మికుల కార్యక్రమం, 1-00 "వనితావాణి" స్త్రీలకు, 1-30 లలిత సంగీతం, 1-50 తె-వా, 2-00 బొమ్మరిల్లు పిల్లలకు, 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయవార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమం, 7-30 మనమంతా ఒకటే— సారస్వతములో ప్రసంగం, 7-40 ఫిల్మ్ గీతం, 8-00 వయోలిన్, 8-30 ఢిల్లీనుండిరిలే 8-40 విరామ సంగీతం, 8-45 ప్రసంగము, 9-00 అం-వా, 9-15 నాటిక. 9-30 అఖిలభారతసంగీత కార్యక్రమం త్యాగరాజ ఉత్సవము (తిరువయ్యారు నుండి రిలే). 11-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

కమ్యూనిస్టు పార్టీలో ముఠాబందీ ధోరణి

వ్యక్తిస్వార్థాలతో పేదల్ని హింసిస్తున్నందుకు విసిగి పలువురి రాజీనామా

(మా ప్రత్యేక విలేఖరి)

దేవరకొండ, జన 8

సెనావత్ భీంనాయక్ తండ్రగ్రామం గాజీనగరం శ్రీ ముంజ్య నాయక్ తాలూకా కాంగ్రెసు కమిటీకి వారి సహచరులగు 64 గురు కమ్యూనిస్టు పార్టీ సభ్యుల రాజీనామా దరఖాస్తులను పంపారు. తాలూకాకమ్యూనిస్టు పార్టీలో 5 సంవత్సరముల నుండి వీరు పనిచేస్తున్నారు. పార్టీ అగ్రనాయకులు చెప్పేది ఒకటి చేసేది ఒకటిగా ఉంటున్నది. రహస్యసమావేశాలంటుచేసి తమతమ వ్యక్తిగత తగాదాలను పార్టీ, నిర్మాణకార్యక్రమము క్రింద జమకట్టి క్రింది తరగతుల కార్యకర్తలకు కార్యక్రమాల సర్క్యులర్ మాదిరిగా ఆర్డర్ జారీ చేయించి గడ్డివాములను అగ్నికి ఆహుతి చేయిస్తూ పశువులపై మందులు ఉపయోగించి బలిగొనుచు కమ్యూనిస్టు నాయకులు వివరీతంగా ప్రవర్తిస్తున్నారని వీరు తెలిపారు. పేదప్రజలలో తగాదాలు సృష్టించి వైరిపేరుతో కమ్యూనిస్టులు వేలకువేలు కాజేస్తున్నారని కూడా వీరు తమలేఖలో తెలిపారు. కమ్యూనిస్టులు మార్క్సిజంబోధిస్తూ కామ్రేడ్లు అవకాశవాదం అమలరిస్తున్నారని పార్టీనాయకత్వం బడాభూస్వాములచెప్పుచేతలలోఉన్నది గనుక యీ పార్టీలో పేదకష్టజీవులకు స్థానం లేదనీ తెలుసుకొని తమ రాజీనామా ఇస్తున్నట్లు వీరు వ్రాశారు.

కాంగ్రెసు పార్టీలో సభ్యత్వము కొరకు ఈ 64 గురు బంజారా కార్యకర్తలు దేవరకొండ తాలూకా కాంగ్రెసు కమిటీకి శ్రీ మంజ్యనాయక్ నాయకత్వాన దరఖాస్తు పెట్టుకున్నారు.

కమ్యూనిస్టుల అరాచకం

కిక్కిరాలగోరారంబోత్యానాయక్ తండాలో యీ నెల 18న బంజారా ప్రముఖులు శ్రీ కృష్ణారెడ్డి వి.మల్లారెడ్డి గ్రామపంచాయతీ అధ్యక్షుల త్రివర్ణ పతాకావిష్కరణ జరిగింది. 16 వ తేదిన కమ్యూనిస్టు ప్రముఖులు శ్రీ తొడేటి నర్సయ్య శ్రీ తొడేటి వెంకయ్య బోత్యానాయక్ తండాలో ప్రవేశించిపాఠశాల ఎదుటనున్నత్రివర్ణ పతాకాన్ని చూచి కండ్లుఎర్రచేసి పతాకాన్ని దించి తగులబెట్టారు. ఇదిచూచి తండాలో నివసించు లంబాడీలు భయభ్రాంతులై పారిపోయారు.

ఈ అరాచకాలను ప్రభుత్వదృష్టికి తెస్తూ యికనైనా జాగ్రత్త పడకపోతే తమ కొనాలని దేవరకొండ తాలూకాకాంగ్రెసు కార్యదర్శి కోరుచున్నారు.

సలాఖపురం కమ్యూనిస్టుల రాజీనామా

జనగామ తాలూకా సలాఖపురం కమ్యూనిస్టులు అయిలయ్య, కొత్తపల్లి సిద్దయ్య మున్నగు వలువురు తాము కమ్యూనిస్టుపార్టీ సభ్యత్వానికి రాజీనామాలిస్తూ కాంగ్రెస్ సభ్యత్వాన్ని అర్థించి ఇలావ్రాశారు:

"మేము గత కొంతకాలము నుండి కమ్యూనిస్టుపార్టీసభ్యులుగాఉండడమే కాక మాలోకొందరము కమ్యూనిస్టు పార్టీ అనుమతితో పంచాయతీ బోర్డు సభ్యులుగాఎన్నికైయుంటిమి.కమ్యూనిస్టుపార్టీ విధానము నేటి పరిస్థితిలో దేశానికిఉపయోగపడకపోవడమేకాక గ్రామాలలోని పేద ప్రజలకు ఏరంగాలలో కూడ సేవచేయలేదని మాదృష్టికివచ్చుటచే రాజీనామాలు యిస్తున్నాము. అంతేకాకుండా పార్టీలో వర్గధోరణులు మితిమీరి పార్టీలోని ఏకసమన్యపై రెండుగాచీలి అంతఃకలహముతో సతమతమవుతున్నది.నిర్మాణదృష్టిలేకుండా సిద్ధాంతమునకుఆచరణకు పొలికలేకుండఉండుటచేకమ్యూనిస్టుపార్టీలోని అన్నిసభ్యత్వాలకుబాధ్యతలకు మారాజీనామాయిస్తున్నాము. యిట్టిదశలో తాలూకాలోఅభ్యుదయ ఆశయాలతో ముందుకు పోవుచున్న తాలూకా జాతీయ యువకసంఘములో సభ్యులుగా చేరుటకు సిద్ధపడుచున్నాము.

...—

దక్షిణ వీట్నాంలో అమెరికాసైనిక జోక్యం

బ్రిటన్‌కు రష్యా హెచ్చరికపత్రం

మాస్కో, జనవరి 18

దక్షిణ వీట్నాంలో అమెరికా సైనిక జోక్యంవల్ల ఆగ్నేయాశియా అంతటా శాంతి భద్రతలకు ముప్పు వాటిల్లగలదని రష్యా నిన్న నొక పత్రంద్వారా బ్రిటన్‌కుతెలియజేసింది.

ఈపత్రం రష్యన్ రాయబార కార్యాలయముద్వారా బ్రిటిష్ విదేశాంగమంత్రి లార్డుహోంకు అందజేయబడింది.

విస్తృత బలవర్ధకాహార పథకం

మూడు సంవత్సరాలకై ప్రారంభం

హైద్రాబాద్, జనవరి 18

విస్తృత బలవర్ధకాహార పథకం క్రింద ఆంధ్రప్రదేశ్‌లో మూడు సంవత్సరాలపాటు వుండే ఒక పథకాన్ని 1960-61లో ఆంధ్రప్రదేశ్‌లో ప్రారంభించారు. సమితి బాలలనిధి సహాయముతో దీన్ని నిర్వహిస్తున్నారు. ఈ పథకం క్రింద ప్రతి జిల్లాలోని ఒక బ్లాకులో పది గ్రామాలను ఎన్నిక చేస్తారు. మత్స్య, పశు పోషక, వ్యవసాయ విద్యాశాఖలు ఇందులోపాల్గొంటాయి. చేపలు, గ్రుడ్లు కాయగూరలు, పండ్లువంటి బలవర్ధకమైన పదార్థాలను గర్భిణీస్త్రీలు,పసిపిల్లలతల్లులు, చిన్నపిల్లలకు 45 మందికి పంచిపెడతారు.

ఈపథకంక్రింద 1960-61లో కోటారట్ల, తోటపల్లి, గూడూరు, కలికిరి, భోనగిరి, 1961-62 లో గార, కొత్తపేట, ఈమని, కోడుమూరు, పొరుమామిళ్ళ, బన్వాడా. పట్టంచేరు, మహబూబాబాద్‌ల బ్లాకులలోని గ్రామాలను నిర్ణయించారు. 1962-63 సంలోకి కొప్పూరు, నూజివీడు, కోడిగానహళ్ళి, మేడ్చల్, పాడ్‌నగర్, లక్నెట్టిపేట, గంగాధర, కళ్ళూరు బ్లాకులను ఎన్నిక చేస్తారు.

మత్స్యశాఖవారుగ్రామపంచాయతులకు జనవరినుంచి జూన్ వరకు ఆరు నెలలవరకు వారానికి రెండు సార్లు పెద్దలకు నాలుగుబౌన్సులు, పిల్లలకు రెండు బౌన్సుల చొప్పున చేపలను పంచుతారు. ఈకార్యక్రమం మహిళా మండలుల ద్వారా సాగుతుంది.

1962 జనవరి నుంచి మత్స్యశాఖవారు తూర్పు గోదావరి జిల్లాలోని కొత్తపేట, గుంటూరు జిల్లాలోని యిమాని, నల్గొండ జిల్లాలోని భోనగిరి బ్లాకులలో చేపల పంపకాన్ని పైన తెలిపిన విధంగా మొదలుపెట్టారు. ఇతర జిల్లాలలో గూడ యీ కార్యక్రమం త్వరలో జరుగుతుంది.

...—

శ్రీ వావిలాల పాదయాత్ర

గుంటూరు, జనవరి 18

సత్తెనపల్లి నియోజకవర్గమునుండి స్వతంత్రుడుగా పోటీచేస్తున్న శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య తన ఎన్నికల ప్రచార వర్యటన సందర్భంగా నిన్నటి కందిన వార్తప్రకారము 60గ్రామాలు పాదయాత్ర చేశారని తెలిసింది.

...—

గజ్వేలు (రి) కి శ్రీ వెంకటస్వామి

హైద్రాబాద్, జనవరి 18

శ్రీ కె. వి. ముత్యాలరావును మహబూబ్‌నగర్ నుండి ఒక పార్లమెంటరీ స్థానానికి పోటీ చేయాల్సిందిగా సూచించినట్లు నిన్న ఇక్కడి కందిన సమాచారంవల్ల తెలుస్తున్నది. అంతకుమునుపు శ్రీముత్యాలరావును గజ్వేలు (రి) స్థానానికి కాంగ్రెసు అభ్యర్థిగా ప్రతిపాదించినట్లు తెలిసింది. ఇప్పుడు ఆ స్థానానికి శ్రీ జి. వెంకటస్వామిని నిర్ణయించారట.

నేపాల్ సరిహద్దు నగరంలో అగ్ని ప్రమాదం

విరాట్‌నగర్, జన 18

నేపాల్ సరిహద్దుల్లోఉన్న విరాట్ నగర్ అను నగరంలో ఒక జనపవార మిల్లులో సంభవించిన అగ్ని ప్రమాదం వల్ల దాదాపు 4.5 లక్షల విలువగల ఆస్తి నష్టమైంది. త్వరలో ఇక్కడికి రానున్న మహేంద్రరాజు స్వాగతార్థము నిర్మించబడిన అనేక స్వాగత ద్వారాలు కూడా తగులబడిపోయాయి.

జమ్మూ-కాశ్మీర్ పోలింగ్ తేదీలు

న్యూఢిల్లీ, జనవరి 18

జమ్మూలో ఫిబ్రవరి 24న, కాశ్మీరులో మార్చి 15న పోలింగ్ జరుగుతుందని నిన్న చీఫ్ ఎలక్షన్ కమిషనర్ శ్రీ కె. వి. కె. సుందరం తెలిపారు. రాష్ట్రప్రభుత్వముతో సంప్రదించిన అనంతరం దాని సూచన ప్రకారమే యీతేదీలు నిర్ణయింపబడినవట.

...—

బ్యాంకాఫ్ ఇండియా లాభాలు

బొంబాయి, జనవరి 18

ఇండియా బ్యాంకుకు 31 డిసెంబరు 1961 సంవత్సరాంతంవరకు ఆదాయం పన్ను, సూపర్‌టాక్స్, ఆడిట్ వల్ల జరిగిన ఖర్చులు పోను, రూ. 12,84,842 - 08 కలుపుకొని రూ. 1,23,16,850 - 88లాభంగడించినది.

ఇటీవలగా స్వాతంత్ర్యం పొందిన టాంగనికా నూతన పార్లమెంటుకు ప్రిన్స్ ఫిలిప్ ప్రారంభోత్సవం జరుపగా ప్రధాని జూలియస్ నైరేరే ప్రసంగించినప్పటి దృశ్యం.

ఎన్నుకోదగిన అర్హతగలపార్టీ కాంగ్రెస్ ఒక్కటే

సూర్యాపేట బహిరంగ సభలో మాజీ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీధేబర్ ప్రబోధం

సూర్యాపేట, జన 18

గతంలో దేశానికి చేసిన సేవ, చరిత్రలను గమనిస్తే ఎన్నికలలో అధికారానికి ఎన్నుకోదగిన అర్హతగలపార్టీ కాంగ్రెసు ఒక్కటే అని మాజీ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యు. ఎన్. ధేబర్ యీ ఉదయం యిక్కడ బహిరంగ సభలో ప్రసంగిస్తూ అన్నారు.

శ్రీధేబర్ ఈ ఉదయమే హైద్రాబాద్ నుండి యిక్కడికి వచ్చారు. తాలూకా కాంగ్రెసు అధ్యర్యాన గాంధీపార్కులో బహిరంగసభ ఏర్పాటైంది. సభకు ముందు శ్రీ ధేబర్‌ను ఆయనతో వచ్చిన లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్, డి-సి-సి- అధ్యక్షుడు శ్రీ జి- ఎస్- రెడ్డి, శ్రీ కంచర్ల వెంకట్రామారావు (ఎం- పి-), సూర్యాపేట టి-సి-సి- అధ్యక్షుడు శ్రీ ఎ- రంగారెడ్డి మున్నగు వారిని ఊరేగించారు.

గత 14 సంవత్సరాలుగా కాంగ్రెసు ప్రభుత్వాలు సాధించిన దేశ ప్రగతిని శ్రీ ధేబర్ సమీక్షించారు- దేశంలో ప్రగతి మార్గంలో నిలువబడిందనీ సామ్యవాద వ్యవస్థానిర్మాణ గమ్యానికై నడుస్తున్నదనీ అందుకై ఉద్యమించి పరిపాలనా భారాన్ని నిర్వహించడంలో సామర్థ్యం చూపుతున్న కాంగ్రెసుకే ఓటు వేయాలని శ్రీ ధేబర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ కొండా లక్ష్మణ్ ప్రజలకు శ్రీ ధేబర్‌ను పరిచయం చేశారు.

శ్రీ ధేబర్ స్థానిక కాంగ్రెసు కార్యకర్తల్ని ప్రముఖుల్ని కూడా కలిసి ఎన్నికల వ్యవహారాల్ని చర్చించారు. ఇక్కడినుండి శ్రీ ధేబర్ ఖమ్మం వెళ్ళారు.

...—

పొందూరు, ఇచ్ఛాపురం సీట్లకు స్వతంత్రపార్టీ అభ్యర్థులు

సోంపేట, జన 18

శ్రీ కోలేవాను సింహాచలం, శ్రీ దళ్ళాట పీతాంబరరెడ్డి వరుసగా పొందూరు (హరిజన రిజర్వుడు), ఇచ్ఛాపురం నియోజకవర్గముల నుండి స్వతంత్రపార్టీ అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ గౌతులచ్చన్న తెలుపుతున్నారు.

గొప్పవేలం అమ్మకం
ప్రముఖ వ్యాపార కేంద్రమైన ఉస్మాన్‌గంజ్‌లో సింగిల్, డబుల్ అంతస్తులు నెం. 490 నుండి 497 మరియు 900 నుండి 902 నెలకు రు. 457/- కిరాయ వచ్చునట్టి వాటిని 19-1-1962 శుక్రవారం సా॥ 8-00 గం. వేలం వేయబడును.
నెలకు రు. 457/- కిరాయ వచ్చునట్టి మల్లీలు, గోదాములను ఎక్కువ పాటదారుపేర వేలంలో అమ్మబడును.
వివరములుగల కరపత్రములు పంచిపెట్టబడుచున్నవి.
జె. మూసా అండ్ సన్స్
ఫోన్: 6111 ఆక్షనీర్స్

జనవరి 19, 20, 21 తేదీలు
ఉ॥ 11-30 కు
ప్రత్యేక ఆటలు:
సత్యజిత్‌రాయ్ వారి
ఉత్తమ చిత్రం
తీన్ కన్య
(ఇంగ్లీషులో ఉపశీర్షికలతో
బెంగాలి చిత్రం)
"గురుదేవు టాగూర్" పోస్టుమాస్టర్, మణికర్, సమాప్తి
3 ప్రఖ్యాతకథలు.
లిబర్టీ- బషీర్‌బాగ్
ఫోన్ నెం. 32741.

24 వ వారం!
సిటిజన్స్ ఫిలిమ్స్ వారు:
గంగా జమున
(టెక్నికలర్)
సంగీతం: నౌషాద్. దర్శకత్వం నితిన్ బోస్.
తా: దిలీప్‌కుమార్, వైజయంతిమాల, నాసిర్ ఖాన్.
ప్యాలెస్- హైద్రాబాద్.
ప్యారడైజ్ -సికింద్రాబాద్.
ఆటలు: 3-00, 6-15, 9-30 గం॥
9 వ వారం
అశోక్ లక్ష్మి
నిజామాబాద్ గుల్బర్గా
7 వ వారము
చంద్రకాంత్— రాయ్‌చూర్.
డిస్ట్రిబ్యూటర్స్: సంగీత్ ఫిలిమ్స్.

నేటి నుండి:
విశ్వశాంతి పిక్చర్స్
శ్రీ జీవితం
(తెలుగు)
తా: పద్మిని, శివాజీగణేశన్, రాగిణి, కన్నాంబ, తంగవేలు, టి. ఆర్. రామచంద్రన్.
రాజరాజేశ్వరి- వరంగల్
రేపటి నుండి:
రిగల్ టాకీస్
ఖైరతాబాద్
ఆటలు: 3-00, 6-15, 9-30 గం॥
—అన్నపూర్ణా విడుదల.

6 వ సంయుక్త వారం!
నగరములో అత్యుత్తమ వినోదరస చిత్రమని వేనోళ్ళ పొగడబడుచున్న చిత్రం
ఎన్. ఏ. టి. వారి: గులేబకావళి
కథ (తెలుగు)
తా॥ యస్. టి. రామారావు, జమున, ముక్కామల, రాజనాల, ఋష్యేంద్రమణి, బాలకృష్ణ, పద్మనాభన్, నల్లరామమూర్తి.
ప్రభాత్ హైద్రాబాద్ అలంకార్ సికింద్రాబాద్
ఆటలు: 3-45, 6-00 మరియు 9-30,
మరియు రామా- వరంగల్ శ్రీప్రభాత్- నిజామాబాద్

—విజయ రిలీజ్.

11 వ మహత్తర సంయుక్త వారం
ఆకర్షణీయ వినోదముతో రసవత్తర ఘట్టముల చిత్రించిన అద్భుత చిత్రము
సుబోధ్ ముఖర్జీస్
జంగ్లీ (ఈస్టుమ్యాన్‌కలర్)
తా॥ షమ్మీకపూర్, సైరాబాను, షకీల, అనూప్‌కుమార్, అజిత్, లలితాపావర్, హెలెన్.
నిర్మాత, దర్శకుడు: సుబోధ్ ముఖర్జీ సంగీతం: శంకర్ - జైకిషన్.
దిల్‌షాద్ హైద్రాబాద్. అజంతా సికింద్రాబాద్.
ప్రతి రోజు 3 ఆటలు: 3-15, 6-30, 9-30.
రెండు థియేటర్లలోను కలకత్తాలో ఎన్. సి. సి. ఇండియాల మధ్య జరిగిన 4 వ క్రికెట్ న్యూస్ రీల్ చూపించబడుచున్నది.
మరియు ప్రకాష్- గుల్బర్గా.
—ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం విద్యుచ్ఛక్తి శాఖ

టెండరు నోటీసు నెం.

స్పెసిఫికేషన్ నెం. ఎస్. ఎల్. ఎం. 3

పనిపేరు:- శ్రీశైలం ప్రాజెక్టువద్ద నివాసమునకు కాని భవనాల నిర్మాణం

పైన తెలిపిన పనిచేయడానికి సీలువేసిన టెండర్లను శ్రీశైలం హైడ్రోఎలక్ట్రిక్ ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారు కర్నూలు జిల్లా శ్రీశైలంలోని తమ ఆఫీసులో 12-2-1962 వ తేదీ సాయంత్రం మూడు గంటల వరకు స్వీకరిస్తారు.

వ. సంఖ్య	పనిపేరు	నెం. సంఖ్య	ఉజ్జాయింపు విలువ	డిపాజిట్ కట్టవలసిన డబ్బు
			రు.	రు.
1.	రెస్ట్‌హౌస్ నిర్మాణం.	1	40,000 లు	1,000
2.	సెంట్రల్ ఆఫీసు నిర్మాణం.	1	60,000 లు	1,500
3.	మందుగుండు సామానులు నిల్వి గోదాములు.	1	13,000 లు	325

అగ్రిమెంటు విధానం. కె-2

డిపాజిట్ డబ్బు చలాన్‌ద్వారా మాత్రమే స్వీకరింపబడును.

ఈ పని మొత్తానికి అయ్యే టెండర్ స్పెసిఫికేషన్ ఖరీదును సేల్స్ టాక్స్‌తో సహా రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాలోగాని, పి. డబ్ల్యు. 111 క్రిందగల ఏ ట్రజరీలోనైనా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, శ్రీశైలం డివిజన్, శ్రీశైలం వద్దుకింద చెల్లించాలి.

స్పెసిఫికేషన్ కాపీలను సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆఫీస్, సివిల్ అండ్ ఇన్వెస్టిగేషన్స్, ఖైరతాబాద్ (పోస్టు) హైద్రాబాద్ (దక్కన్) మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, శ్రీశైలం ప్రాజెక్టు డివిజన్‌లకు పరభాస్తుతోపాటు 10-20 రూ. న.పై.ల చలానాను పంపుతూ 25-1-1962 నుంచి ఆఫీసు పనిచేయు వేళలలో పొందవచ్చు.

టెండర్ దారులు పూర్తి పనిని లేక పైనతెలిపిన పనులలో ఏ ఒక్కదానినైనాగాని తెలుపుతూ డిపాజిట్ ధనాన్ని, ప్రత్యేక చలానాలతో పంపాలి.

సూపరింటెండింగ్ ఇంజనీర్,
సివిల్ అండ్ ఇన్వెస్టిగేషన్స్.

టెలిగ్రామ్స్: హైడ్రాలిక్స్.
టెలిఫోన్: 82098.

8వ సంయుక్త వారం

మూడు వారాల్లోనే ఈ చిత్రాన్ని జంటనగరాల్లోని మూడు లక్షల మంది ప్రేక్షకులు చూచారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో కనివిని ఎరుగని కొత్త రికార్డులను స్థాపించిన అద్భుత చిత్రం

అన్నపూర్ణా వారి:

ఇద్దరు మిత్రులు

(తెలుగు)

తా: నాగేశ్వరరావు, గుమ్మడి, రేలంగి, రమణారెడ్డి, పద్మనాభం, రాజసులోచన, ఇ. వి. సరోజ.

దీపక్ మహల్ — హైద్రాబాద్.
రాజేశ్వర్ — సికింద్రాబాద్.

రెండు థియేటర్లలో 3 ఆటలు: 2-30, 6-00, 9-30 గం॥

శ్రీ నివాస్ - వరంగల్ — నవయుగ రిలీజ్

అభిప్రాయ వేదిక:

'పోస్టాఫీసు' ప్రదర్శనం

ఈనెల తొమ్మిదవ తేదీన రవీంద్రశతజయంతి సందర్భములో హైదరాబాదు ఇండియన్ నేషనల్ థియేటరు వారు నిర్వహించిన శతదినోత్సవ కార్యక్రమములో రవీంద్రుని "పోస్టాఫీసు" నాటికను ప్రదర్శించారు.

సాధారణముగా రవీంద్రుని రచనలు ప్రదర్శనకు అనుకూలమైనవి కావని అంటూ ఉంటారు. వాటిలో మన నాటికల కుండే నాటకీయ లక్షణాలు-అంటే-కథ, దానికో యిమాక్సు, పాత్రల కదలికలు, మాటల్లో హావభావాలు-ఇలాంటివి ఏవో ఉండవంటారు. అది కొంత నిజమే కావచ్చు. ముఖ్యముగా పోస్టాఫీసులో ఆ లక్షణాలు బొత్తిగా లేవు.

పోస్టాఫీసు ఒక కుర్రవాని భావన. అంతే అతనికేదో సుస్తీచేస్తే బయట తిరగొద్దని వైద్యుడు సలహా ఇస్తాడు. ఆ సలహాని ఆరోగ్యము పొందవలసిందిగా మామ కుర్రవానికి చెబుతాడు. మామ-అల్లుడు బయట తిరగకుండా ఆపగలిగాడేగాని - అతని మనస్సులో తిరిగే ఆలోచనలను మాత్రము ఆపలేకపోతాడు. ఆ కుర్రవాడు బయటికి వెళ్ళే వీలులేక కిటికీవద్ద కూచుని బయటకనబడే చెట్లూ, గుట్టలూ, ఆకాశము, నక్షత్రాలూ మొదలయిన ప్రకృతిదృశ్యాలను కన్నులారా చూచి ఆనందిస్తుంటాడు. అవి చూచాక అతను ఆచెట్లూ, గుట్టలూ దాటి ఎక్కడికో దూరముగా వెళ్ళాలనీ, ఆకాశాన్నందు కోవాలని ఉవ్విళ్ళూరుతూ ఉంటాడు. వాకిట్లోకూచుంటే పెరుగమ్మే అబ్బీ, గంటలు కొట్టే సిపాయి, పూలు అమ్మే అమ్మాయి, అడుకునే అబ్బాయిలు-వీరంతా కనబడుతుంటారు. వాళ్ళను చూసినప్పుడల్లా వాళ్ళతోబాటు ఆపనిచేయాలని కుతూహలపడుతుంటాడు

తన ఇంటికెదురుగా ఒక పోస్టాఫీసును రాజుగారు పెట్టిస్తారు. రాజుగారు తనకొక ఉత్తరము వ్రాస్తాడని ఆ అబ్బాయి నమ్మకము. ఆ పసివాని నమ్మకాన్ని హేళన చేయాలని పెత్తందారు ప్రయత్నిస్తాడు. అబ్బాయిని ఊరడించాలని తాతయ్య, రాజవైద్యులు ఎంతో ప్రయత్నిస్తారు. కాని ఎవరూ అతని ఆరోగ్యాన్ని కాపాడలేకపోతారు ఇది విషయము

ఇలాంటి ఊహ ఇతివృత్తముగాగల నాటికను రక్తికట్టించాలంటే చాలా ఇబ్బంది ఉంది. దానికి తగిన వాతావరణం ఉంటేగాని కుదరదు. ఇండియన్ నేషనలు థియేటరువారు యీ విషయములో ఎంతో శ్రద్ధ తీసుకుని కృతకృత్యులయ్యారని చెప్పకతప్పదు.

ఇందులోని విషయమంతా ఒక ఇంట్లో జరుగుతుంటుంది ఇంట్లోకి ఎంతో మంది వస్తూ పోతూ ఉంటారు. దీన్ని సూచించడానికి ఒక చక్కటి పాదను సిద్ధంచేశారు. ప్రేక్షకులకు కనిపించవలసిన ఇంటి లోపలి భాగాన్ని ఎదురుగా ఖాళీగా ఉంచి-మిగతా ప్రక్కలకు గుమ్మాలుంచి చక్కగా ఇంట్లోకి రావడము, ఇంట్లో మాట్లాడడం అనే భావన కలిగేట్లు ఏర్పాటు చేశారు.

ఇంటిముందు వీధి, వీధివెనుక గద్దె, గద్దెకు ఒకమూలన పెద్ద ఊడలు దిగిన వృక్షము, గద్దెమెట్లు ఎక్కి నులుగు తిరిగితే మళ్ళీ ఇంకొక వీధివైపునకు-ఇంటివెనుకకు వెడుతుంది. గద్దెకు చాలా వెనుక-దూరాన ఆకాశము, ఆకాశములో మినుకు మినుకుమనే నక్షత్రాలు. వీధిలోని వృక్షమునుంచి ఇంటిముందు జలజలా రాలిపడుతుండే పూలు, అవి ఏరుకోడానికి వచ్చే అమ్మాయి, ఆవీధినుంచి గద్దెమెట్లెక్కి యీ ఇంటివెనుకవైపుకి వెళ్ళేవారూ, అటునుంచి గద్దె దిగివచ్చి ఇంటిముందు నుంచి పోస్టాఫీసువైపు వెళ్ళేవారూ, అటు అబ్బాయికీ, ఇటు ప్రేక్షకులకూ స్పష్టముగా కనిపిస్తుంటారు. చెట్లమీది పక్షుల కిలకిలలూ, దూరముగా రైలు యేళ్ళ రొదా- వినిపిస్తుంటాయి. ఈ విధముగా ఆ నాటికకు అవసరమైన వాతావరణానికి తగిన కాంతులు, వాద్యాలతో చేకూర్చి మనస్సుకు ఆహ్లాదాన్ని కలిగించేంత ప్రశాంతంగా నిర్వహించారు. మైకును కూడా ప్రేక్షకులకు కనబడకుండాను, ఎంత చిన్న ధ్వనినయినా స్పష్టముగా వినిపించడానే పద్ధతిలోనూ అమర్చారు. ఇంత జాగ్రత్త తీసుకోబట్టే ఈ నాటికను ప్రేక్షకులు అమిత ఆసక్తితో చివరి వరకూ చూచారు. అనుకూలమైన "రవీంద్ర భారతి" థియేటర్ పాత్రధారులందరి నటన వారి కృషికి తోడ్పడ్డాయి.

ముఖ్యముగా రఘు పాత్ర-నాటికలో పెద్దది. ఈ పాత్రను సురేష్ బహుచక్కగా నిర్వహించాడనడంలో సందేహము లేదు. సంభాషణ స్ఫుటముగా, నిర్భయముగా, భావయుక్తముగా ఉంది. అవసరమైన హావభావాలను నేర్పుగా ప్రదర్శించాడు. నాటికలో వైద్యుడు పాత్రచాలా చిన్నది. ఐనా ఈ పాత్రను నిర్వహించిన శ్రీరామచంద్రరావు-నడకలో, ఇతర హావభావాలలో వారు చూపిన పోకడలు, సునిశితహాస్యముతో ప్రశంసనీయముగా ఉన్నాయి. మంచి సాధన చేశారని చెప్పాలి. మిగతావారంతా తమ తమ పాత్రలను చక్కగా పోషించారు.

రవీంద్రుని రచనలోని భావన ప్రేక్షకులకు చక్కగా అర్థమయ్యేందుకు హైదరాబాదు ఇండియన్ నేషనల్ థియేటరువారు చూపిన శ్రద్ధ అభినందనీయము, శ్లాఘనీయము.

—శ్రీ కె.ఎల్. నరసింహారావు

తెలంగాణ గ్రామాధికారులు

ఎట్టి చర్యకూ నిర్ణయించలేదని సంఘ కార్యదర్శి ప్రకటన

హైద్రాబాద్, జన 18

గ్రామాధికారుల కష్టనష్టాల సమస్య విషయంలో ఎట్టి చర్యకూ దిగడాన్ని గూర్చి తెలంగాణ గ్రామాధికారుల సంఘం ఏమీ నిర్ణయం తీసుకోలేదని సంఘ కార్యదర్శి శ్రీ లక్ష్మీనరసింహారావు నేడొక ప్రకటన చేశారు. వస్తులేవరైనా సహాయ నిరాకరణకు పూనుకుంటే అది వారి సొంత బాధ్యతే అవుతుందనీ గ్రామాధికారుల భవిష్యత్తుకు గురించి అధికారులతో సంఘం తగు ప్రయత్నాలు చేస్తుందనీ శ్రీ లక్ష్మీనరసింహారావు అన్నారు.

జాతీయ కళా ప్రదర్శనానికి ఈనెల 2 న ఉపరాష్ట్రపతి ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, జనవరి 18

జనవరి 21న న్యూఢిల్లీలోని రవీంద్ర భవనంలో జాతీయ కళా ప్రదర్శనకు ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ ప్రారంభోత్సవం జరుపుతారు. ప్రదర్శనను, లలితకళా అకాడమీ నిర్వహిస్తుంది.

ఈ సంవత్సరం యేచిత్రమూ తగు స్థాయిలోలేనందున సువర్ణ పతకము యెవరికీ యీయలేదు. కాని దిగువ వారికి రు 1000 ప్రకారం బహుమతులు మాత్రం యీయబడినవి.

(శ్రీయుతులు హిమ్మత్‌లాల్ షా, అరుణ్‌బోస్, రెడ్డప్ప నాయుడు, సోంనాథ్ హోరే, ఎ.ఎ. రైజా, అక్బర్ పదాంసీ, ఎస్. ధనపాల్, ఇందర్‌జీత్.

పంజాబ్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ అధ్యక్షులు శ్రీ జాకాచంద్‌గుప్త నేటి సాయంత్రం 6 గంటలకు ఆంధ్రప్రదేశ్ వర్కింగు జర్నలిస్టుల యూనియన్ కార్యాలయములో యూనియన్ సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తారు.

వెలగల ఆస్తి వేలము

మహబూబునగరం తాలూకా జాదేపల్లి జడచర్ల గంజ్‌లో 2 పక్కా మడిగెలు 43. 44- 10 ప్రతి మడిగె 311¼ చదరపు గజముల విస్తీర్ణము గలది. వీటిలో విశాలమైన గోదాం మరియు నివాసయోగ్యమగు ఇల్లు మరియు మంచినీళ్ల బావి ఇవికాక 4 ప్లాట్లు ప్రతి ప్లాటు 3.1¼ చదరపు గజముల విస్తీర్ణము గలది. మంజూరానక్షా ప్రకారం పునాదులు నింపి లేసిమెంట్ వరకు లేచియున్నవి. ముస్లిం వక్ఫ్ బోర్డు మంజూరి ప్రకారం 1962 జనవరి 28 ఆదివారం ఆ దేశోట ఉదయం 10 గంటలకు హరాజు చేయబడును. వివరములు వేరే కరపత్రములో ప్రకటింపబడినవి.

ముల్లా అబ్దుల్ బాసిత్
సెక్రటరి సదర్ అంజుమన్
ఇస్లామియాట్రస్ట్
నవిఖానా అక్బర్,
జూబ్లీ పోస్టుఆఫీసు ఎదుట,
పత్తర్‌ఘట్టి, హైదరాబాద్

నేడే సా॥ 3-15 నుండి గొప్ప విడుదల

లైట్ & షేడ్స్ సాంఘికచిత్రం

సంజోగ్

తా: ప్రదీప్‌కుమార్, అనితాగుహ, సుభాషిణి, రాజ్‌మెహర, ఓంప్రకాశ్.

దర్శకత్వం: ప్రమోద్ చక్రవర్తి
సంగీతం: మదన్‌మోహన్.

మనోహర్
సికింద్రాబాద్
ఆటలు: 3-15, 6-30, 9-30.

నేడు సా॥ 3-0 గం॥ గొప్ప విడుదల

ఇంపైన సంగీతము గల వినోద చిత్రము
శివాజీ ప్రొడక్షన్స్

అమర్‌దీప్ (కొత్త ప్రింటు)

తా॥ దేవానంద్, వైజయంతిమాల, పద్మిని, రాగిణి, ప్రాణ్, జానీవాకర్.

అశోక్ - హైద్రాబాద్
ఆటలు: 3-0, 6-15, 9-30 గం॥

జంటనగరములలో బ్రహ్మాండమైన విడుదలకై నిరీక్షించండి.

జగ్గయ్య సమర్పించు జాగృతి చిత్రా వారి

పదండి ముందుకు

తా॥ జగ్గయ్య, జమున, గుమ్మడి, రమణారెడ్డి, నాగయ్య, సి. ఎస్. ఆర్, జి. వరలక్ష్మి, నూతన బాలనటుడు సురేష్, (హైద్రాబాద్ నుండి)

రాబోవు మార్పు:

సాగర్ — హైద్రాబాద్
చిత్రా — సికింద్రాబాద్
లక్ష్మి — వరంగల్

—వాడి ఫిలిమ్ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్

వేలం ప్రకటన

కార్పొరేషన్‌కు చెందిన ఈ దిగువ తెలుపబడిన వివిధ రకముల ఖాళీ గోనెసంచులు 24-1-1962 తేదీ ఉ॥ 11-30 గంటలకు, హైద్రాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్‌గారి కార్యాలయము, దారుల్ షఫా, హైద్రాబాద్‌యందు వేలం వేయబడును.

			నెంబర్లు
1.	ఈజిప్షియన్ బియ్యపు ఖాళీ గోనె సంచులు	1 క్విన్‌టల్ పట్టేవి.	1000
2.	యం. పి బియ్యపు ఖాళీ గోనె సంచులు	,,	7000
3.	జాస్మతి బియ్యపు ఖాళీ గోనె సంచులు	,,	200
4.	గోధుమల ఖాళీ గోనె సంచులు	,,	7000
5.	బర్మా బియ్యపు ఖాళీ గోనె సంచులు	,,	750
6.	పంచదార ఖాళీ గోనె సంచులు	,,	1000

పాట పాడదలచినవారు పాటలో పాల్గొనక పూర్వము రు. 500/- డిపాజిట్ కట్టవలెను. మిగతా వివరములు కమీషనర్, మునిసిపల్ కార్పొరేషన్ హైద్రాబాద్‌వారి కార్యాలయము నుండి కార్యాలయము పని చేయు సమయములలో పొందగలరు.

తనఖీ కొరకు ఖాళీ గోనెసంచులు ఈసామియా బజార్ మార్కెట్ మల్లీల గోదాముల యందు శనివారము మినహా మిగతా రోజులలో తనఖీ చేయగలరు.

సి. రాంరెడ్డి
ఆఫీసర్ ఇన్‌ఛార్జి ఫెయిర్ ప్రైస్ షాపులు
మునిసిపల్ కార్పొరేషన్, హైద్రాబాద్.

జంటనగరాలలో

జనవరి 26 రిపబ్లిక్ దినోత్సవంరోజున బ్రహ్మాండమైన విడుదల

జాతీయ భావసమైక్యతకు దోహదమైన గొప్ప చిత్రం

బి. ఆర్. ఫిలిమ్స్‌వారి:

'ధర్మపుత్ర'

నటీనటులు: మాలాసిన్హా, శశికపూర్, రెహమాన్, ఇంద్రాణిముఖర్జీ, మనోహర్‌కృష్ణ, తబస్సుమ్, దేవన్, రోహిత్, నిరూపరాయ్.

నిర్మాత: బి. ఆర్. చోప్రా
దర్శకుడు: యాష్‌చోప్రా

ఆచార్య చతుర్‌సేన్‌శాస్త్రి వ్రాసిన "ధర్మపుత్ర" గ్రంథం ఆధారంగా వ్రాయబడిన స్క్రీన్ ప్లే.

మాటలు: అక్తర్-ఉల్-ఇమాన్
పాటలు: సాహిర్
సంగీతం: ఎస్. దత్తా

జమ్రుద్ మహల్ — పూర్తి ఎయిర్ కండిషన్‌హాలు) హైద్రాబాదు.
ప్యారడైజ్ — (ఎయిర్‌కండిషన్ హాలు) సికింద్రాబాద్.
మూవీస్ (ప్రై) లి రిలీజ్.

నేటి రాత్రి — నేటి రాత్రి

సుఖీభవ వారి

బికారిరాముడు

దర్శకత్వం: పాలగుమ్మిపద్మరాజు — నిర్మాత: బి.ఆర్.నాయుడు

తారాగణం: కాంతారావు, పి. నాగభూషణం, సి. ఎస్. ఆర్, రమణారెడ్డి, జి. వరలక్ష్మి, రాజసులోచన, మీనాకుమారి, సీత.

సాగర్ — హైద్రాబాద్
చిత్రా — సికింద్రాబాద్
మార్కండేయ — వరంగల్

ఆటలు: 2-45, 6-15, 9-30.

—సుందరీ పిక్చర్ సర్క్యూట్ విడుదల.

చిట్ టెండర్ నోటీస్

దిగువ నుదాహరించిన పనులకొరకు హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో రిజిష్టరయిన కంట్రాక్టర్లనుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	పని పేరు	కంట్రాక్టు మొత్తం	కంట్రాక్టు స్వరూపం	హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సికింద్రాబాద్ ట్రెజరీలో డిపాజిట్ చేయవలసిన పైకము	టెండర్ డాక్యుమెంట్ ఖరీదు	పనిపూర్తి చేయవలసిన గడువు	టెండర్ డాక్యుమెంటు కొనుటకు దరఖాస్తు పంపవలసిన తేది	టెండర్ డాక్యుమెంటు యిచ్చు తేది
(1)	లాలాగూడ, బోయిగూడలో కలెక్టర్ డ్రెయిన్ విస్తరణ చేయుట.	4545-00	K. 2	114-00	4-50	ఒక మాసం	24-1-62	29-1-62

నోటు:- (1) అడిషనల్ కమీషనర్ తరపున అడిషనల్ సిటీ ఇంజనీర్ చే టెండర్లు 31-1-1962 మధ్యాహ్నం 1 గంటవరకు తీసుకొని అదేరోజు సాయంత్రము 3 గంటలకు తెరువబడును.

(2) రేట్ల షెడ్యూలుతో టెండరు ఫారములు పై పట్టిక 6వ కాలములో చూపబడిన పైకం చెల్లించిన 29-1-62 మధ్యాహ్నము 1-30 నుండి సా॥ 4-30 మధ్యన పొందవచ్చును. ఈ పైకం వాపసు యివ్వబడదు. అట్టి పైకమును నగదులో హైద్రాబాదు మున్సిపల్ కార్పొరేషన్ సికింద్రాబాద్ డివిజనులోని మున్సిపల్ ట్రెజరీలో చెల్లించవలెను.

(3) ఇంతకుముందు ఇన్‌కంటాక్స్ క్లియరన్స్ సర్టిఫికెట్ సంపియుండని మొదటి టెండరుదారుడు జతపరుచవలెను.

(4) పనులు మద్రాసు డిటెయిల్డు స్టాండర్డు స్పెసిఫికేషన్ ప్రకారం నిర్వహించవలెను.

(సం) ఎం. హెచ్. ఖాన్
18-1-62, అడిషనల్ సిటీ ఇంజనీర్
హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
సికింద్రాబాద్ డివిజన్.

సూపరింటెండెంట్
ఇంజనీరింగ్ (అకౌంట్స్) శాఖ
హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్
సికింద్రాబాద్ డివిజన్.
16-1-1962

Edited Printed and Published by N. Narotham Reddy M. A.
for the Golkonda Publications Ltd at Golkonda Printingpress Hyderabad A P